సరకుల వెంటనే డిలివరీ చేయుటకు పూచీ పడెదము
తంతి: "ARULMART" ఆఫీసు ఫోన్: 21807 నివాసం: 62809
మోతిబాబా ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్
హెడ్ ఆఫీసు: వరదా ముత్తియప్పన్ వీధి, మద్రాసు-1.
తిరుచ్చి, దిండిగల్ మీదగా మధురకు ప్రతిదినం పార్సిల్ సర్వీసు
బ్రాంచీలు: తిరుచ్చి, దిండిగల్ & మధుర.
వరవపైన చేర్పు: త్వరితపైన సేవ.
ప్రొప్రయిటర్లు: జ్యోతి వేస్ట్ పేపర్ కంపెనీ

Regd No. M. 1118

సంపుటం 47 సంచిక 210

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

కుష్ఠు సమస్త మహావ్యాధులకు
మొదటినెలలోనే 40% నివారణ! బొల్లికి కూడ గ్యారంటీ!!!
మాలెపిన్ అమోఘజౌషధం
వివరములకు:- గ్రంథే రఘురామ గుప్త, అమర జ్యోతి ప్రొడక్ట్స్, మార్కాపురము. - కర్నూలు జిల్లా.

గురువారం 3-11-1960 x x x THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ఎన్నికల సంఘంలో పళ్లంరాజు స్థానే నరోత్తమరెడ్డి: ఢేబర్ సూచన

విభేదాలు మాని సంస్థను పటిష్ఠం చేయాలని అధిష్ఠానవర్గం విజ్ఞప్తి

రాష్ట్రకాంగ్రెస్‌కు ఎన్నికయ్యే కొత్త అధ్యక్షులు కార్యవర్గం మార్చరాదని ఐక్యసంఘటన వాదం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 2: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి శ్రీ పళ్లంరాజు ఎన్నికైన తరువాత, ఎన్నికల సంఘంలో ఏర్పడే ఖాళీకి శ్రీ నరోత్తమ రెడ్డిని ఎన్నుకోవాలని, రాయపూర్ చర్చల సందర్భంలో శ్రీ యు. ఎన్. ఢేబర్ ఆంధ్ర కాంగ్రెస్ నాయకులకు సూచించినట్లు తెలిసింది.

ఇదివరలో హైదరాబాదు వచ్చి మధ్యవర్తిత్వం నెరపిన శ్రీ కామరాజ్, ఢేబర్ లు మళ్ళీ రాయపూర్ లో ఉభయవర్గాల నాయకులను కలుసుకునివిభేదాలు విస్మరించి, పళ్లంరాజు పట్లవిధేయతతో మనస్ఫూర్తిగా సహకరించాలని కోరారు.

మంత్రివర్గ విస్తరణ ప్రసక్తి ఇప్పట్లో లేదని ఆ వ్యవహారం యావత్తు ముఖ్యమంత్రికే వదలారని కూడా తెలిసింది.

ఆంధ్రనాయకులు సమైక్యతతో కలిసికట్టుగా పనిచేసి, వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్‌ను పటిష్ఠం చేయాలని కేంద్ర నాయకులు కోరారు.

కాంగ్రెస్‌లో ఐకమత్య సాధన కోసం శ్రీ నరోత్తమరెడ్డి ఎంతో ఉదారతతో తనంతట తానురాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షపదవినుంచి వైదొలగడానికి సిద్ధపడ్డారు గనుక ఎన్నికల సంఘంలో, పళ్లంరాజు స్థానే నరోత్తమరెడ్డి తీసుకోవడం సముచితంగా ఉంటుందని శ్రీ ఢేబర్ సూచించినట్లు అధికార వర్గ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కార్యవర్గం మారరాదు

ప్రస్తుత సమస్య నరోత్తమరెడ్డిస్థానే అధ్యక్షులుగా పళ్లంరాజును ఎన్నుకోడం మాత్రమే. కాబట్టి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం పునర్నిర్మాణం ప్రసక్తిలేదు. కార్యవర్గం ఇప్పుడు ఉండనే ఉన్నది. కొత్తగా కార్యవర్గంఎన్నుకోడంగాని కొత్తవారిని నామినేట్ చేయడంగాని అనవసరం అని ఐక్యసంఘటనకు చెందిన ఒక ప్రధాన నాయకుడు చెప్పారు.

ఇవాళ ఉదయం శ్రీ పళ్లంరాజు ముఖ్యమంత్రి ఇంటికివెళ్ళివారిని కలుసుకుని ప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు చర్చించారు.

రాయపూర్ కాంగ్రెస్ సమావేశంలో తెను, తెదితర నాయకులు అధిష్ఠానవర్గంతో జరిపిన చర్చల సారాంశాన్ని వివరించారు.

ఆర్థికమంత్రి బ్రహ్మానందరెడ్డి ఈ ఉదయమే ఇక్కడికి వచ్చారు. రాయపూర్ సమావేశంలో, ఐక్యసంఘటన తరఫున బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు, అధికారపక్షం తరఫున సంజీవయ్య అల్లూరి ప్రభృతులు కామరాజ్, ఢేబరీలతో చర్చించారు.

వివిధవర్గాల నాయకుల సమావేశం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌కు నూతన అధ్యక్షుణ్ణి ఎన్నుకునే నిమిత్తం సర్వసభ్య సమావేశాన్ని ఏ తేదీన ఏర్పాటు చేసే వీలుగా ఉంటుందో నిర్ణయించడానికి వివిధవర్గాల నాయకులతోనూ శ్రీ పళ్లంరాజు చర్చలు జరపదలచారు. ఉభయవర్గాలవారు, శ్రీ పళ్లంరాజును అధ్యక్షులుగా అంగీకరించారుగాబట్టి ఆయన ఏకగ్రీవంగా ఎన్నికవడం ఖాయం. శ్రీ అల్లూరి నవంబరు 7-నగాని కలకత్తా నుంచి తిరిగిరారు. అందువల్ల వివిధవర్గాల నాయకుల సమావేశం ఈ నెల రెండవ వారంలోగాని సాధ్యంగాకపోవచ్చు.

నవంబరీ ఆఖరువారంలోగాని, లేదా డిసెంబరు మొదటివారంలోగాని ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేయాలని, ఇందుకు ఏతేదీ నిరయిస్తే బాగుండేదీ వివిధ వర్గాల నాయకులతో మాట్లాడాలని శ్రీ పళ్లంరాజు అభిప్రాయపడుతున్నట్లు తెలిసింది.

భాయీ సాబ్

"కొద్దిమొత్తందగ్గిర కేక మాడకు; కరవాలేదు. పనికొస్తావ్; ఆఫీసు బాయ్‌గా ఇవ్వాళే అర్జీ రిస్తాం అని ఇతగాడికి చెప్పా; ఏమంటారు?"

కాంగ్రెస్ వాదులలో విభేదాలు

నెహ్రూ, సంజీవరెడ్డిగార్ల కృషి ఫలోన్ముఖం

రాయపూర్, నవంబరు 1: అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశ సందర్భంలో జరిగిన ఇష్టాగోష్ఠి సమాలోచనల వల్ల వివిధ రాష్ట్రాలలో కాంగ్రెస్ వాదుల విభేదాలు త్వరలోనే తీరిపోయే అవకాశం ఏర్పడిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ అన్నారు.

వివిధ రాష్ట్రాలలోని విభిన్న కాంగ్రెస్ వర్గాలమధ్య సమరస భావాన్ని కలిగించటంలో ప్రధాని శ్రీ నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి కృతకృత్యులయారని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

పంచాయతీ కోర్టుల నిర్వహణగూర్చి విచారణ

ముగ్గురు సభ్యులతో సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, నవంబర్ 1: దేశంలో పంచాయతీ కోర్టులు పనిచేయాల్సిన విధానాలను విచారించేందుకు ప్రభుత్వం ఒక ప్రత్యేక త్రిసభ్యసంఘాన్ని నియమించింది.

కేంద్ర శాసనవ్యవహారాల శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ పి ఆర్. రాజగోపాల్‌తోపాటు దేశీయ వ్యవహారశాఖ ప్రతినిధి ఒకరూ, సమాజికాభివృద్ధి సహకార శాఖ ప్రతినిధిఒకరు ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు.

ఈసంఘం వివిధ రాష్ట్రాలు పర్యటించి ఆయారాష్ట్రాల నివేదికలను ఆయారాష్ట్ర అధికారులతోకలిసి పరిశీలిస్తుంది.

త్వరితగతిన న్యాయ నిర్వహణను సులభంగానూ తక్కువ ఖర్చుతోను సాధించే అంగాలుగా పంచాయతీకోర్టులను ఎలా రూపొందించటం అనేది ఈ సంఘపు ప్రధానాశయం. ఈపంచాయతీ కోర్టులను ప్రచారంలోకి తీసుకొనిరావటానికి ఏ ఏచర్యలు తీసుకోవాలనే విషయాన్నికూడా ఈసంఘం పరిశీలిస్తుంది.

ఈపంచాయతీ కోర్టులను ఎలా నియమించాలి. ఎన్నికద్వారా నియమించాలా లేక ప్రభుత్వం నియమించాలా, ఈకోర్టుల నిర్వహణపద్ధతులకు కావలసిన ఆర్థికతులు ఏ మిటి, వీరికి శిక్షణ యివ్వాలా, పంచాయితీ కోర్టులకూ సివిల్ కోర్టులకూగల అధికార పరిధి, పంచాయతీకోర్టుల న్యాయ నిర్వహణ పర్యవేక్షణ ఎలా ఉండాలి మొదలైన విషయాలను ఈసంఘం పరిశీలిస్తుంది.

నివేదిక సమర్పణ

కొండజాతుల కమిషన్ అభ్యర్థన

న్యూఢిల్లీ, నవంబరు 1; కొండజాతుల కమిషన్ అనుకున్నప్రకారం తను నివేదికను డిసెంబరు ఆఖరుకు అందచేయలేరని తెలుస్తున్నది.

గత ఏప్రిల్ లో నియమించిన ఈ కమిషన్ నివేదిక సమర్పణకు ఏప్రిల్ ఆఖరువరకు గడువు ఇవ్వవలసిందిగా రాష్ట్రపతిని కోరినట్లు తెలుస్తోంది.

తాలూకా స్థాయిలో తెలుగులో పరిపాలన

ఆంధ్రప్రదేశ్ అవతరణ వార్షికోత్సవ సందర్భమున ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 1:— తాలూకా స్థాయి వరకు రాష్ట్రంలోని 14 జిల్లాల్లో తెలుగును పరిపాలనా భాషగా అనుసరించాలని నిశ్చయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేడు చెప్పారు.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రమునుండి ఆంధ్రప్రదేశ్ అవతరణ పండుగవార్షికోత్సవ సందేశమును ఇస్తూ తెలిసన్నీ తెలుగు పైపుగైటర్లు లభ్యము అవగానే పరిపాలనాభాషగా తెలుగును క్రమక్రమంగా అమలు జరుపుతారని ముఖ్యమంత్రి తెలియజేశారు.

తృతీయ ప్రణాళికా కాలంలో 6-11 ఏళ్ల పిల్లలందరినీ నిర్బంధ ప్రాథమిక విద్యావిధానము క్రిందకు తీసుకొనిరాదలచినట్లు గూడా ముఖ్యమంత్రి ప్రకటించి ఇందుకు కావలసిన సన్నాహాలు అన్నీ జరుపుతున్నాయన్నారు.



యుద్ధం, శాంతిసమస్యలపై చైనా వైఖరిలో మార్పు

ఏదేశానికి ఆ దేశంలో కమ్యూనిస్టు విధానం వేరుగా ఉండవచ్చని అంగీకారం

పెకింగ్, నవంబరు 2: చైనా కమ్యూనిస్టుపార్టీ ఈమధ్యవరకు ప్రపంచిస్తున్నవిధానంలో ఇప్పుడు ఏదో కొత్తమార్పు వచ్చినట్లు కన్పిస్తున్నది. ఇంతవరకు ప్రపంచసమస్యల పరిష్కారానికి, కమ్యూనిజం విజయానికి యుద్ధం చాలా ముఖ్యమైనమార్గంగా భావించిన ఈ కమ్యూనిస్టు పార్టీ, ఇప్పుడు యుద్ధం ముఖ్యంకాదని, విప్లవాలు యుద్ధాలద్వారా ఎగుమతిచేయబడే సరుకులుకావని, ఆయుధబలప్రయోగప్రదర్శనాలతో విప్లవాలు ఎగుమతికావని భావిస్తున్నది.

ఇటువంటి కొత్త అభిప్రాయాలతో, చైనా కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంత ప్రచార పత్రిక "రెడ్ ఫ్లాగ్" ఒక వ్యాసాన్ని ప్రకటించింది. "చైనా విప్లవంవల్ల తేలిన ముఖ్య సిద్ధాంతాలు" అని ఈ వ్యాసంపేరు. ఇది రెండుభాగాలుగా వుంది. ఇందులో మొదటిభాగంలో చైనా విప్లవచరిత్ర వివరింపబడింది. రెండోభాగంలో మావ్ సేటుంగ్ వ్రాసిన గ్రంథములలో నాల్గవభాగంపైవిమర్శ వుంది. ఈ గ్రంథం ఈ మధ్యనే ప్రకటితమైంది. ఈ విమర్శ భాగంలో ఇప్పటి నూతన్న విధానం ప్రపంచింప బడింది.

ఈ వ్యాసాన్ని పెకింగ్‌లోని అన్ని పత్రికలు ప్రకటించాయి: మార్క్సిస్టు-లెనినిస్టులు ఎప్పుడూ ఈ విషయం చెబుతూనే వున్నారు. విప్లవంఅన్నది ఎగుమతిచేసే సరుకుగాని, దిగుమతి చేసుకునే సరుకుగాని కాదు. ఇట్లాగాక, ఇంతోవిధంగా భావించడం అంటే, పూర్తిగా దోషభూయిష్టం అవుతుంది. మార్క్సిస్టు - లెనినిస్టు అయినవాడెవ్వడూ విప్లవాన్ని యుద్ధంద్వారా పోషిస్టు దేశాలు వ్యాప్తిలోకి తీసుకురావాలని చెప్పడు" అని ఈవ్యాసం చెబుతున్నది.

ఇందులో యుగోస్లావ్ కమ్యూనిస్టులనుగూర్చిన విమర్శగూడా వుంది. ఈ యుగోస్లావ్ కమ్యూనిస్టు, చైనా కమ్యూనిస్టులు యుద్ధాన్ని ప్రచారం చేస్తున్నారని ప్రచారంచేస్తూ, సామ్రాజ్యవాదులకు మాత్రమే ఉపయోగపడే అసంబద్ధ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని ఈ వ్యాసంలో పేర్కొనబడింది.

ప్రపంచంలో విప్లవాత్మకశక్తులుఅభివృద్ధిచెందుతూ వున్నందువల్ల, చైనా రిపబ్లిక్ వంటి ప్రజా ప్రజాస్వామ్యం అవతరించడంవల్ల, సామ్రాజ్యవాదులు జంకి, యుద్ధాన్ని ప్రారంభించలేకపోతున్నారని, శాంతిసురక్షితం అవడమేగాక, సోవియట్ రష్యా నాయకత్వంలో పనిచేస్తున్న సర్వసోషలిస్టు కూటమి రాజ్యాలకు బలం చేకూరుతున్నదని, ఆ బలంవల్ల శాంతి రక్షింప బడుతున్నదని కూడా "రెడ్ ఫ్లాగ్" లోని ఈ వ్యాసం వివరిస్తున్నది.

"రెడ్ ఫ్లాగ్"లో ప్రకటితమైన ఈ వ్యాసంలో ఇంకా ఇట్లావున్నది. అన్ని దేశాలలోను సోషలిస్టు విప్లవం ఒక్కసారిగా విజయాన్ని సాధించలేదు. ఆయాదేశాల ప్రజలు వారివారి శక్తిసామర్థ్యాలనుబట్టి, కృషినిబట్టి, అందుకోసం చేసుకుంటున్న ప్రయత్నాల యొక్క ఫలితాన్నిబట్టి క్రమంగా విప్లవాలను తేగలుతారు. విజయాలను పొందగల్గుతారు.

"అసలు విశ్వప్లవం అన్నది రెండు దశలుగా విభజితమై వుంటుంది. (1) బూర్జువా సైనిక యంత్రాన్ని నాశనం చేసి, కార్మికవర్గం, చైనాలోలాగా, అధికారాన్ని తనచేతుల్లోకి తెచ్చుకోవడం, (2) అధికారాన్ని కైవసం చేసుకున్న అనంతరం, శాంతియుతమైన మార్గాలద్వారా సోషలిస్టు సమాజాన్ని నిర్మించడం.

ఈవ్యాసంలో లాలాదోట్ల లెనిన్, మావ్ సేటుంగ్‌ల ప్రవచనాలు ఉటంకింపబడుతూ వచ్చాయి. ఏ దేశంలో అయినాసరే విప్లవాలు ఆ దేశంయొక్క పరిస్థితులనుబట్టి, రాజకీయమైన ఆకాంక్షలనుబట్టి రావలసిందేగాని, మరోవిధంగా వచ్చేందుకు వీలులేదని, ఈపరిస్థితులు అన్ని దేశాలలోను ఒకేవిధంగా వుండవని, ఆయా జీవస్థితినిబట్టి మారుతూ వుంటాయని ఈ ఉద్ధృత వాక్యాలు వ్యాఖ్యాలిస్తున్నాయి.

ప్రపంచశాంతి రక్షించడానికి మార్గాలను సూచిస్తూ ఈ పత్రిక ఇల్లా వ్రాసింది. "సోషలిస్టుకూటమిని బలపరచడము, ప్రపంచ ప్రజావిప్లవోద్యమాన్ని బలపరచడము, ప్రపంచ శాంతి సంరక్షణకు మార్గాలు, శాంతి, విప్లవము, పరస్పరవిరుద్ధమైన మనే వాదం పరమ నిర్వీర్యమైంది."

అమెరికా జలాంతర్గామి రాకెట్లకు సౌకర్యాలు

కామన్సులో బ్రిటిష్ ప్రధాని ప్రకటన

లండన్, నవంబరు 1: అమెరికన్ పొలారిస్ రాకెట్ జలాంతర్గాములకు బ్రిటన్ సదుపాయాలు కలుగచేయాల్సి ఉందని బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ నేడు కామన్సు సభలో వెల్లడించారు. అమెరికన్ జలాంతర్గాములకోరకు ఒక లంగరు వేసేందుకు ఒక జలాంతర్గామి కేంద్రాన్ని ఒక రేలియాజే కవునూ బ్రిటన్ నిర్మించ పూనుకున్నదని శ్రీ మాక్మిలన్ అన్నారు.

శాంతి సమయాలలో సాధారణగస్తీ తిరిగే అమెరికా జలాంతర్గాములకు ఈ కేంద్రం వినియోగ పడుతుంది.

లంగరు కేంద్రాన్ని క్లైడ్ నదిముఖద్వారంవద్ద ఏర్పాటు చేస్తారని శ్రీ మాక్మిలన్ వెల్లడించారు.

కులమత పక్షాలు ఎన్నికలకు నిలవకుండాని షేధం

ప్రధానమంత్రికి ప్రజాసోషలిస్టుపార్టీ లేఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 2: కులమత సంబంధమైన పక్షాలు ఎన్నికలలో పాల్గొనకుండా నిషేధించాలని ప్రజాసోషలిస్టు పార్టీ కోరింది.

ఇదు నిమిత్తం ప్రభుత్వం ఒక శాసనం చేసేటట్లు చూడవలసిందిగా ఈ పార్టీ ప్రధాన మంత్రికి ఒకలేఖ వ్రాసింది.

ఆయాపక్షాలను ఎన్నికలలో పాల్గొనకుండా నిర్వర్తించటానికి వాటిలో సభ్యత్వంఅన్నికులాల మతాల వారికి ఇస్తున్నారా లేదా అన్నది మాత్రే చాలదనీ ఆయా పక్షాల లక్ష్యాలు ఆశయాలు అవి పనిచేసే తీరూ ప్రధానంగా గమనించాలనీ ప్రజా సోషలిస్టుపార్టీ సూచించింది.

ఈ లేఖలో ఏ పక్షాన్ని పేరుతో ఉదహరించక పోయినా వీరి దృష్టిలో వున్నది హిందూ మహాసభ, జనసంఘం ముస్లింలీగు, జమయత్ ఉల్ ఉలేమా, అకాలీదళం దక్షిణాదిని గల ఇతర కులమత సంబంధ పక్షాలు అని భావించబడుతున్నది.

ప్రభుత్వం సమర్థిస్తుందన్న హామీ వుంటే ఈ విషయంలో తను బిల్లును ప్రతిపాదించటానికి తాను పూనుకొనగలమని కూడా ప్రజా సోషలిస్టుపార్టీ ఈలేఖలో ప్రధానికి తెలియ చేసింది.

దండయాత్ర నెదుర్కోడానికి క్యూబాలో పెద్ద సన్నాహాలు

పౌరసేనకు భారీ ఆయుధాలస సప్లయ్

హవానా, నవంబరు 21: ప్రధాని డా॥ ఫిడెల్ కాస్త్రో వర్ణించిన "క్యూబాపై అమెరికా కృతనిశ్చయ దాడిని" ఎదుర్కొనే నిమిత్తం దేశాన్ని పూర్తిగా ఆయుధాలతో నింపివేయటానికి క్యూబా అంతటా అత్యవసర కార్యక్రమాలు అతి శీఘ్రంగా జరుగుతున్నాయి.

ఆది, సోమవారాలలో పౌరసైనికులందరికీ చక్కోస్లవేకియాలో తయారైన ఆయుధాలు, రైఫిళ్లు, సబ్ మెషిన్ తుపాకులు పంచిపెట్టారు. ఈ రోజున హవానాలో సైనికులందరికీ ఆయుధాలను విరివిగా అందజేస్తున్నారు.

ఈరోజున భారీ ఆయుధాలను పంచిపెట్టారు.

"శత్రువులు వచ్చేశారు" అనేపుకారు నగరమంతటిలోనూ పాక్కింది. కానీ, జరిగిన అసలు సంఘటన ఇది! హవానాకు తూర్పుదిశలో ఉన్న మతాంజాస్ రాష్ట్రంలో శిక్షణ సైనికులకు, రక్షణ విప్లవ వ్యతిరేకులకు మధ్య పోట్లాట జరిగింది. ఒక పౌర సైనికునికి బుల్లెట్ దెబ్బ తగిలింది. అతడు తీవ్రంగా గాయపడ్డాడు. 'గట్టిశిక్షణ' నేర్చుకు నేందుకు 1,000 మంది పౌర సైనికదళాన్ని హవానాలోని ఈ తర ప్రాంతాలకు పంపారని తెలుస్తున్నది.

భద్రతా మండలికి పోర్చుగల పోటీ

పాశ్చాత్యరాజ్యాల మద్దతు

ఐక్యరాజ్యసమితి, నవంబరు 2: భద్రతామండలినుంచి ఈ సంవత్సరాంతంలో ఇటలీ విరమించుకొంటుంది గాబట్టి పశ్చిమ ఐరోపాకు కావలసిన ఆ స్థానానికి పోర్చుగల్‌నుపెట్టి బలపర్చాలని అమెరికా, తదితర పాశ్చాత్య రాజ్యాలు నిశ్చయించుకున్నట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది.

అయితే ఇందుకు సోవియట్ యూనియన్‌గాని, ఆసియా ఆఫ్రికా రాజ్యాలుగాని సహేమీ ఒప్పుకోవు. అందువల్ల, పశ్చిమ ఐరోపారాజ్యాలు భద్రతామండలి స్థానానికి పోర్చుగల్ బదులు ఇంకోరాజ్యాన్ని - బహుశః నెదర్లాండ్‌ను అభ్యర్థిగా పెట్టవచ్చు.

ట్యునీషియా ఖాళీ చేసే స్థానానికి అరబ్ రిపబ్లిక్ ఎన్నికపడ్డం ఖాయం ఇజ్రేల్ అనుకూలవరాల ప్రతిఘటనున్నప్పటికీ, అరబ్ రిపబ్లిక్ అభ్యర్థిత్వాన్ని అమెరికా బలపరుస్తుంది.

భద్రతామండలి సభ్యత్వానికి పట్టుబట్టబద్దని గెలిచే అవకాశాలు అట్టే లేవని పశ్చిమ ఐరోపారాజ్యాలు పోర్చుగల్‌కు చెప్పినా పోర్చుగల్ వినలేదట.

ఎన్నికల సంఘం ఎన్నికపద్ధతి

మార్పాలని కాంగ్రెస్ కార్యవర్గం ఆలోచన

రాయపూర్, నవంబర్ 1: రాయపూర్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో ఎన్నికలసంఘానికి 5-వ సభ్యుని ఎన్నుకొనటంలో సంభవించినప్రతిస్తంభన దృష్ట్యా, ఓటింగుపద్ధతిని, అందులోని లోపాలను కాంగ్రెసు కార్యవర్గం తిరిగి పరిశీలించవచ్చునని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడు విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

నెహ్రూతో బక్షీ చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 1: కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీగులాం మహమ్మద్ నేడు ప్రధాని నెహ్రూనూ, దేశీయాంగశాఖమంత్రి శ్రీ పంత్‌ను కలుసుకొని కాశ్మీర్ రాష్ట్రంలోని పరిస్థితి, భారత పాక్ సంబంధాలు, కాశ్మీరుకు సంబంధించిన త్రైపక్షీయ పంచవర్ష ప్రణాళిక మొదలైన వివిధ అంశాలపై చర్చలు జరిపారు.

విద్యార్థుల సమ్మె

హైదరాబాద్, నవంబరు 1: తమ కోరికలను కాలేజి అధికారులు అంగీకరించనందుకు నిరసనగా గుంటూరుజిల్లా, చీరాల వి. ఆర్. యస్. కాలేజి విద్యార్థులు గత 5 దినాలనుండి సమ్మె చేస్తున్నారు. పరిష్కారానికి విద్యార్థి యూనియన్ ప్రయత్నిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ మహాసభలు
గుంటూరులో జిల్లా పరిషత్తు గ్రౌండ్సునందు
నవంబరు 6 వ తేదీన ఉ॥ 8-00 గం॥లకు ప్రారంభము
అధ్యక్షులు: శ్రీ యస్. కె. డి. పాలివాల్ (ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ అధ్యక్షులు)
ప్రారంభకులు: శ్రీ ఎమ్. ఆర్. మసాని, ఎమ్. పి. (స్వతంత్రపార్టీ జనరల్ సెక్రటరీ)
శ్రీమాన్ రాజగోపాలాచారి, ఆచార్య రంగా
పాల్గొందురు.
సాయంకాలము 6 గం॥లకు గొప్ప బహిరంగసభ
నవంబరు 7 వ తేదీ ఉ॥ 8-00 గం॥లకు ప్రతినిధుల పార్టీ సమావేశము
పార్టీ సభ్యులు, తదితర ప్రజలు వేలాదిగా పాల్గొని కార్యక్రమమును జయప్రదమొనర్చ ప్రార్థన.
ఇట్లు
ఆహ్వాన సంఘము

దేవసుందరి

రోజా పుష్ప తైలము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం, హరించి చక్కగా విరోచనము కలిగించును. 15 తు॥ డబ్బీ రు 1-4-0 పోస్టేజి 1-1-0 మా దగ్గిరలేగాక, కాలందడు దొరుకును.

పి. శి. ఏ. అండు కో, ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

కావలెను

అనుభవముగల బిఏ బి. ఇడి, సెయింట్ మేరీస్ మిడిల్ స్కూల్, భుమ్మంపెట్టు (ఆంధ్రప్రదేశ్) నందు పనిచేయుటకు కావలెను. దరఖాస్తుపై హైస్కూలు మేనేజరుకు వెంటనే పంపుకొనగోరడమైనది.

ఉచితం! ఉచితం!

చైనా బొకే సెంటు 6 సీసాలు ఒకేదఫా కొనువారికి ఆకర్షణీయమైన 6 రకాల 1961 క్యాలెండర్లు ఉచితంగా పంపుతాము. సెంటు వెల వి. పి. ద్వారా రు. 10 మాత్రమే. వెంటనే వ్రాయండి

శ్రీ శాయినాథ్ ఏజన్సీస్

పి. బి. నెం. 2315, మద్రాసు-3.

ఆల్ ఇండియా రేడియో

హైదరాబాద్, ఆల్ ఇండియా రీజనల్ న్యూస్ యూనిట్ నందు పనిచేయుటకు ఒక తెలుగు రిపోర్టరు కావలెను. అర్హతలు: (1) చక్కని సామాన్యవిద్యార్హతలు, ముఖ్యముగా గుర్తింపబడిన యే యూనివర్శిటీ నుండి గానీ డిగ్రీ పొందియుండవలెను. (2) కనీసము రిపోర్టరుగానో, కరస్పాండెంటుగానో లేక సబ్ ఎడిటర్ గానో న్యూస్ పేపర్ లేక న్యూస్ ఏజెన్సీయందు పనిచేసియుండవలెను. (3) బ్రాడ్ కాస్ట్ చేయుటకు అనువైన న్యూస్ కాపీ తయారు చేయుటకు చక్కని అనుభవమున్నూ ఇంగ్లీషు నుండి తెలుగునకు తర్జుమా చేయుటకు సామర్థ్యము కలిగియుండవలెను.

ప్రారంభములో ఉద్యోగము పూర్తిగా తాత్కాలికమైనది. అటుతరువాత స్టాఫ్ ఆర్టిస్టు కంట్రాక్టు క్రింద తీసికొనబడుదురు. ఈ ఉద్యోగమునకు జీతము స్కేలు రు. 300-20-500. ఇందు నెలవారీ యిచ్చే అలవెన్సులుకూడా చేరియున్నవి. ఇన్‌టర్వ్యూకు, టెస్టుకు, పిలువబడే దరఖాస్తుదార్లు, స్వంత ఖర్చులమీద రావలెను. పూర్తి అర్హతలు, అనుభవం తెలుపు వివరములు గల దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ న్యూస్ సర్వీసెస్, ఆల్ ఇండియా రేడియో, న్యూఢిల్లీ-1 వారికి 20-11-60 తేదీలోగా చేరవలెను.

DA 648/(6)/60

జయంతి ట్యుటోరియల్ కాలేజి

నె. 48, హారిస్‌రోడ్. పుదుపేట, మద్రాసు-2. Phone 84773

జయంతి కాలేజిలో జయం నిశ్చయం

గత సెషన్ల అతులిత ఫలితం.

అనేకమంది డిస్టింక్షనులతో ఉత్తీర్ణులు

మద్రాసు, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయముల

ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ

ఈ కాలేజీ ప్రొఫెసర్లు.

అనేక సంవత్సరాల అనుభవంతో

ఆరితేరిన అధ్యాపకులు, మాటలు వేయనేల.ఈ విద్యాపీఠము

విద్యార్థుల కల్పకంబు - వినరా ఆంధ్రా!

ఈ క్రింది పరీక్షలకు చదివేవారికి సలక్షణమైన శిక్షణ:

(I) Pre'University (II) B. A. (III) B.Sc.

సకల యంత్రసాధన రసాయన సంపత్తిగల లేబొరేటరీ

వ్యగ్రహాలతో పాటిగా వర్ష పొకర్యాలు గల హాస్టలు

ఆంధ్రవెంకటేశ్వర పి. యు. సి. బి. ఎ,బి.ఎస్ సి1960 సెప్టెంబరుపరీక్షలకు

7-11-60 నుంచి క్లాసులు ప్రారంభం

"తామసించి చేయ దగ దెట్టి కార్యంబు"

వెంటనే దరఖాస్తు పంపండి.

25 నయాపైసలు పోస్టు టిక్కెట్లు పంపినవారికి కాలేజీని గూర్చిన సమగ్ర వివరములు గల ప్రాస్పెక్టస్ పంపబడును.

జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

సంధ్యాలలో అనుబంధ సర్వీసుల యేర్పాటు

సంధ్యాలలో యీక్రింద తెలిపిన సర్వీసులు చేయుటకు నిర్ణయించిన ఫారములో టెండర్లు కోరబడుచున్నవి.

1. సంధ్యాల రైల్వేస్టేషనులో దిగిన పార్శిళ్లు, మరియు గూడ్సు వీధుల వెంట తీసికొనిపోయి డెలివరీ చేయుట.
2. సంధ్యాలలో యింజిన్లవద్దనుండి, గిడ్డంగులవద్దనుండి, వ్యాపార స్థలముల నుండి, కన్‌సైనర్లు పంపే పార్శిళ్లు మరియు గూడ్సు ప్రోగు చేసికొని, సంధ్యాల గూడ్సుస్టేషనుకు చేరవేసి బుక్కు చేయుట.

టెండరు ఫారములు యితరులకు మార్చకూడదు. వానిని పొందగోరువారు సెట్టు 1 టికి స్వయముగా లేక మనియార్డరుగా 22-11-60 తేదీనగాని, అంతకు ముందుగా గాని సెట్టు 1 టికి రు. (10 రూపాయలు పది మాత్రము) చెల్లించి, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, పాలక్కాడు, మద్రాసు 3,వారినుండి పొందవచ్చును. ఏ పరిస్థితులలో కూడా, టెండరు ఫారముల ఖరీదు వాపసు యివ్వబడదు.

ఇతర వివరములు టెండరు ఫారములతో పంపబడును.

మద్రాసు-3.
28-10. 60.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

ద్విసభ్యనియోజకవర్గాల రద్దుకు ప్రభుత్వ నిర్ణయం

బిల్లు తయారవుతున్న సూచన

న్యూఢిల్లీ, నవంబరు 1: ద్విసభ్య నియోజకవర్గాలను రద్దు చేయుటకు భారతప్రభుత్వం నిర్ణయించిందని తెలిసింది. ఇందుకుగాను కేంద్ర న్యాయ మంత్రిత్వశాఖ బిల్లును తయారు చేస్తున్నది. బిల్లు ఆమోదించబడిన వెంటనే ద్విసభ్య నియోజకవర్గాలు రద్దుచేయబడుతవి. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రుల మహాసభ చర్చించింది. ఒకే సభ్యుని ఎన్నుకునే నియోజకవర్గాలకు అనుకూలంగా మహాసభ అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ ఏమిచర్చించినా మెజారిటీ సభ్యులు ఏకసభ్య నియోజకవర్గాలకు అనుకూలంగా తమ అభిప్రాయం వెల్లడించారు.

ద్విసభ్య నియోజకవర్గాలు ఎన్నికల్లో కులమత సంబంధమైన పరిశీలనలకు దారితీస్తున్నవని భావించబడినది. లోక్‌సభకు 100 కి పైన ద్విసభ్య నియోజకవర్గాలున్నవి. వచ్చే జనరల్ ఎన్నికల్లో ఏకసభ్య నియోజకవర్గాలు మాత్రమే ఉండాలని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నట్లు కనబడుతుంది. బిల్లు ఆమోదింపబడిన తరువాత ఎన్నికసంఘం నియోజకవర్గాలను నిర్ణయించటం జరుగుతుంది. కాని వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టబడుట సాధ్యమవుతుందా అనేవిషయం స్పష్టంగా తెలియడంలేదు.

ఎలెక్ట్రికల్ టేబిల్ లాంపులు, వాల్ బ్రాకెట్లు, షేడ్సు, గ్లోబులు, వగైరా మీ యింటిని అలంకరించుటకు మావద్ద గలవు. ఒక తఫా వచ్చి చూడండి.

BASHEER'S NOVELTY PALACE, 112, Devaraja Mudaly Street, Madras-3.

ఆంధ్ర యూనివర్శిటీ

టెండరు నోటీసు

నెం. AA1/9320/60/26-10-60

నూగాటి హౌస్, బోట్ హౌస్‌లకు ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషన్ పనులు చేయుటకై ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారు, వాల్తేరు,వారిచే 14-11-60 తేదీ సోమవారం సా॥ 4 గం॥లవరకు సీలు వేసిన టెండర్లు ఆందుకొనబడును. షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్లు కావలసినవారు, రిజిస్ట్రారువారికి దరఖాస్తు చేస్తూ, వాని ఖరీదుక్రింద రు. 5/-లు చెల్లించి పొందవచ్చును.

జి. వి. ఎస్. ఎల్. నరసింహం, అసిస్టెంటు రిజిస్ట్రారు(అకౌంట్స్).

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం

ప్రీ ప్రొఫెషనల్ పరీక్షా ఫలితాలు

తిరుపతి, నవంబరు 2: 1960 సెప్టెంబరులో జరిగిన ప్రీ-ప్రొఫెషనల్ పరీక్షలో గెలుపొందిన వారి నెంబరు ఇవి.

1. ఇంజనీరింగ్

తొలి సంవత్సరం

పూర్తి పరీక్ష: ఎవరూ లేరు.

గెలుపు 1 వ భాగం-ఇంగ్లీషు: 1 2 7 9 10 12 14 16 24 25 28 29 36 38 40 47 65 69 70 72 75 85 91 92 95 97 98 101 103 టు 106 109 112 114 116 117 119.

గెలుపు 1 వ భాగం-లెక్కలు 5 22 30 31 40 41 51 67 68 70 టు 72 77 79 టు 81 83 85 88 89 93 97 98 110 113 119.

గెలుపు 1 వ భాగం-ఫిజిక్సు: 19 22 31 32 39 41 67 76 80 83 105 113 120.

గెలుపు 1 వ భాగం-కెమిస్ట్రీ: 6 9 10 12 13 30 31 34 35 37 39 టు 41 43 48 49 54 71 74 76 78 79 83 84 88 100 105 టు 107 112.

గెలుపు 2 వ భాగం-ఫిజిక్సు: 4 9 53 71 73 76 88 90 99 105.

గెలుపు 2 వ భాగం-కెమిస్ట్రీ: 2 5 టు 10 15 20 టు 22 24 26 27 31 టు 35 37 42 45 46 52 53 56 టు 63 66 67 70 76 79 82 94 98 104 112 114 115 118.

పరా 2 వ భాగం-డ్రాయింగ్ లో ఫలితాలు తరువాత ప్రకటిస్తారు.

2. మెడిసిన్

పూర్తి పరీక్షలో గెలుపు-ఎవ్వరూ లేరు.

గెలుపు 1 వ భాగం-ఇంగ్లీషు: 123 128 132 134 137 139 141 142 145 146.

గెలుపు 1 వ భాగం-ఫిజిక్సు: 126 127 134 137 143 144 146 148.

గెలుపు 1 వ భాగం-కెమిస్ట్రీ: 122 127 129 134 137 టు 140 144 146 147 149.

గెలుపు 1 వ భాగం-బాటనీ:-126 128 137 144 147 149.

గెలుపు 1 వ భాగం-జూఆలజీ:-128 142 147.

గెలుపు-2 వ భాగం-ఫిజిక్సు:-126 129 132.

గెలుపు 2 వ భాగం-కెమిస్ట్రీ-125 135 145 253.

గెలుపు 2 వ భాగం-బాటనీ:124 128 134 136 137 141 143 144 147 149.

గెలుపు 2 వ భాగం జూఆలజీ: 128 130 131 133 134 136.

3. వ్యవసాయం

పూర్తి పరీక్షలో గెలుపు-ఎవ్వరూ లేరు.

గెలుపు 1 వ భాగం-ఇంగ్లీషు: 155 57 58 60 టు 62 64 టు 67 70 73 77 78 81 83 టు 86 88 89 92 టు 194.

గెలుపు 1 వ భాగం ఫిజిక్సు-158 163.

గెలుపు 1 వ భాగం కెమిస్ట్రీ: 151 52 58 59 61 63 67 75 78 80 82 83 85 89 90 96 టు 98 203 204 207.

గెలుపు 1 వ భాగం-బాటనీ: 150 53 టు 55 58 68 71 72 75 78 81 83 87 96 200 203.

గెలుపు 1 వ భాగం-జూ ఆలజీ: 154 59 63 67 68 70 71 75 టు 77 83 85 90 91 95 టు 97.

గెలుపు 2వ భాగం-ఫిజిక్సు: 19 1207

గెలుపు 2 వ భాగం-కెమిస్ట్రీ: 155 66 74 79 85 91 206 207.

గెలుపు 2 వ భాగం బాటనీ: 156 59 62 79 81 టు 83 87 91 95 96 99 200 205.

గెలుపు 2 వ భాగం-జూఆలజీ: 150 54 58 59 63 67 68 70 71 75 76 90 91 96 97 200 207.

4. వెటర్నరీసైన్సు

పూర్తిపరీక్ష గెలుపు - ఎవ్వరూ లేరు-

గెలుపు 1 వ భాగం-ఇంగ్లీషు: 228 246.

గెలుపు 1 వ భాగం-ఫిజిక్సు: 219 20 28 31 38 43 46.

గెలుపు 1 వ భాగం-కెమిస్ట్రీ: 208 09 11 14 15 17 19 21 22 24 31 33 37 38 44 46 47 49 50 52.

గెలుపు 1 వ భాగం-బాటనీ 220 21 29 34 43 47.

గెలుపు 1 వ భాగం-జూ ఆలజీ: 208 టు 10 12 17 టు 19 31 41 42 47.

గెలుపు 2 వ భాగం-ఫిజిక్సు: 208 09 16 20 38.

గెలుపు 2 వ భాగం-కెమిస్ట్రీ: 224 27 45.

గెలుపు 2 వ భాగం-బాటనీ: 228 24 28 31 32 34 35 43 47 టు 49 52.

శ్రీవాణంగణం

గుంటూరు ఎర్రచెరువు స్థలంలో క్రీడాంగణం

ఈ తలకొలనువగైరా కూడా ఏర్పడగల సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 1: ఈ పట్టణంలో నిర్మించదలచిన క్రీడాంగణానికి ఎర్రచెరువుస్థలాన్ని నిర్ణయించారు.

ఈ చెరువును పూడ్చించి, క్రీడాంగణ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా పురపాలకసంఘ ప్రత్యేకోద్యోగిని కోరటమైంది.

ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్యా ప్రధాన పర్యవేక్షకుడు శ్రీ సత్యనారాయణరాజు అధ్యక్షతను, పురప్రముఖులూ, క్రీడాసంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాలు జరిగాయి.

శ్రీ నడింపల్లి నరసింహారావు ప్రభృతులు కొందరు క్రీడాంగణానికి జిల్లా పరిషత్తు మైదానాన్ని, దేవాలయస్థలాన్ని సూచించారు. కాని ఆ సూచనలకు ఇదివరకే వ్యతిరేకత వెల్లడింపబడింది.

పురపాలకసంఘ ప్రత్యేకాధికారి శ్రీ జె. రామారావు ప్రస్తుత స్థితిగతులలో 25 ఎకరాల విస్తీర్ణంవున్న ఎర్రచెరువు స్థలమే ఇందుకు తగివున్నదనీ, మార్చి ఆఖరుకల్లా ఇది నిర్మాణానికి సిద్ధంకాగలదని అన్నారు. వెనుకటి పురపాలకసంఘం అక్కడ క్రీడాంగణం నిర్మించాలని తీర్మానించి వున్నందువల్ల పని త్వరగా జరగటానికి వెసులుబాటుకూడా వున్నదన్నారు.

క్రీడాంగణమేకాక, పడవలక్లబ్బు, ఈతలకొలను, ఆరుబయలు రంగస్థలం, ఇతర క్రీడలకు వలసిన ఏర్పాట్లుకూడా చేయటానికి అక్కడ జేబీలున్నదని ఆయన అన్నారు.

వెనుకటి పురపాలకసంఘం క్రీడాంగణ నిర్మాణ కార్యాలకు 50 వేలరూపాయలుకూడా మంజూరు చేసివుంది.

శ్రీ సత్యనారాయణరాజు దినదినాభివృద్ధి చెందుతున్న ఈ పట్నంలో క్రీడాంగణాన్ని శాశ్వత ప్రాతిపదికపైనే నిర్మించాలనీ, అట్లయితే కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లనుకూడా వాడుకోవచ్చుననీ అన్నారు. ఎర్రచెరువుస్థలమే ఇందుకు బాగా తగివున్నదనీ, వచ్చే వేసవినాటికి క్రీడాంగణానికి రూపురేఖలు ఏర్పడగలవనీ అన్నారు.

స్త్రీల హాకీపోటీల్లో బొంబాయి వోటమి

తిరువనంతపురం, నవంబరు 1: స్త్రీల జేశీయ హాకీ ఛాంపియన్‌షిప్ తొలూకు రెండవ సెమిఫైనల్ లో ఇవ్వాళ, ఇంతవరకూ ఛాంపియన్ గావున్న బొంబాయి కొత్తగా పాల్గొంటున్న మైసూరుతో వోడిపోయింది.

బొంబాయిజట్టు ఒక్కగోలు చేయగలిగింది. మైసూరు రెండు గోలులు కొట్టింది.

మైసూరు, పంజాబుతో ఫైనల్ ఆడవలసివుంది. ఈ పోటీ 3 వ తేదీన జరుగుతుంది.

టెస్టుపోటీలకు టీము

మనదేశంలో హాకీటెస్ట్ పోటీలలో పాల్గొనవస్తున్న శ్రీలంక స్త్రీల హాకీ జట్టుతో ఆడేందుకు 15 గురిని ఎంచారు. వీరిలో మైసూరువారు 5 గురు బొంబాయివారు ముగ్గురు, మహారాష్ట్రవారు ముగ్గురు, మద్రాసువారు ఇద్దరు, మధ్యప్రదేశ్, ఢిల్లీలవారు ఒక్కొక్కరు వున్నారు. వీరు కాళ తిరువనంతపురం, ఢిల్లీ, నాగపూరులలో జరిగే పోటీలకు వేరే 9 మందిని ఎంచారు.

స్కూళ్ళ హాకీలో ఆంధ్ర వోటమి

ఇందోర్, నవంబరు 1: దేశీయ పాఠశాలల హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఇవ్వాళ సెమిఫైనల్స్ పూర్తి అయాయి. బీహారు ఢిల్లీనీ, పంజాబు ఆంధ్రనీ వోడించాయి.

బీహారు రెండు గోలులకు ఢిల్లీ ఒక్కగోలు చేయగలిగింది. పంజాబు 4 గోలులు చేస్తే ఆంధ్ర ఒక్క గోలు కూడా చేయలేకపోయింది

పశ్చిమమండల రంజీట్రోఫీ

సూరత్, నవంబరు 1: పశ్చిమమండల రాంజీట్రోఫీ క్రికెట్ పోటీలో ఇవ్వాళ గుజరాత్ 222 పరుగులతో మొదటి ఇన్నింగ్సు పూర్తిచేసింది. తర్వాత సౌరాష్ట్ర మొదటి ఇన్నింగ్సు ప్రారంభించి ఆట పూర్తియేవేళకు ఒక వికెట్టు నష్టానికి 16 పరుగులు తీసింది.

థామస్‌కప్ బాడ్మింటన్‌కు భారత్ టీము

బొంబాయి, నవంబర్ 1: భారత్ బాడ్మింటన్ ఛాంపియన్ శ్రీ నందూ నటేకర్ వచ్చేనెలలో బాంకాక్‌లో జరుగనున్న థామస్‌కప్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనబోయే భారత్ జట్టుకు నాయకుడుగా ఎంచబడినాడు. ఈ జట్టులో సర్వశ్రీ ఎ. ఎల్. దివాన్, పి. డి. దీక్షితా, దత్తూఘోష్, సురేష్‌గోహెల్ వున్నారు. శ్రీ ఎస్. ఆర్. ఛడా మేనేజరు.

పశ్చిమగోదావరి ఆటల పోటీలు

కేంద్రముల నిర్ణయంపై తర్జన భర్జనలు

కొవ్వూరు, అక్టోబర్ 30: పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు డిస్ట్రిక్టు (ఎడ్యుకేషను) ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఎసోషియేషను ఇటీవల జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ యు. ఎస్. బావాజీ అధ్యక్షతను నిడదవోలుజిల్లా పరిషత్ హైస్కూలులో సమావేశమై పోలవరం, నిడదవోలులలో 1960-61 సంవత్సరమునకు స్కూళ్ల ఆటలపోటీలను నిర్వహించుటకు నిశ్చయించింది. దీనికి కొంద రభ్యంతరము తెలియజేసినందువల్ల తిరిగి ఏలూరులో మూడవ జోను ఏర్పాటుచేసిరి. ఈ జోనులఏర్పాటులో ఒక ప్రాంతమునుండి మరియొక ప్రాంతమునకు పోవుటకు విద్యార్థి ఒక్కంటికి రు 6 లు పైగా రాకపోకఖర్చు అగునట్లు తెలియవస్తోంది. దీనికి కారణం తాడేపల్లిగూడెం, తాలూకాలోని స్కూళ్లు పోలవరం జోనులో ఆడేందుకు ఏర్పాటు చేసినందువల్ల, కొవ్వూరుస్కూలు పోలవరంజోనులో ఆడుటకు ఏర్పాటు చేసినందువల్ల కలుగుతుంది. తాడేపల్లిగూడెం, తాలూకా స్కూళ్లకు, కొవ్వూరుస్కూళ్ల విద్యార్థులకు నిడదవోలుజోను చాలా దగ్గరకనుక ఆ విధంగా ఏర్పాటుచేసే విద్యార్థులకు సౌకర్యము, తక్కువ ధనం ఖర్చు, ఎక్కువమంది విద్యార్థులు ఆటల పోటీలయందు పాల్గొను అవకాశము కలుగుతుంది. కొన జిల్లా విద్యాశాఖాధికారులు విద్యార్థుల కష్టనష్టములను గుర్తించి తగు ఆర్డర్లు జారీ చేస్తారని స్కూలు లీడర్సు ఆశిస్తున్నారు.

(స్వ. వి.)

సంగ్రహ వార్తలు

ట్రిచేంద్రంలో సోమవారంనాడు జరుగవలసిన బొంబాయి - మైసూరు స్త్రీల జాతీయహాకీ సెమిఫైనల్ పోటీ వర్షంయిలాన మంగళవారానికి వాయిదాపడింది.

తేరళ-హైదరాబాద్ రంజీట్రోఫీ క్రికెట్ పోటీ డిసెంబర్ 30 వ తేదీ నుంచి మూడురోజులపాటు హనుమకొండలోని సర్వార్థసాధక ఉన్నత పాఠశాల ఆటస్థలంలో జరుగుతోంది. ఇందుకు తగుఏర్పాట్లు చేసేందుకు శ్రీ ఐ. వెంకటరామ నరసయ్య అధ్యక్షతను సంఘం ఏర్పడింది.

రంజీట్రోఫీ దక్షిణమండలం పోటీలలో మద్రాసులోజట్టుకు నాయకుడుగా శ్రీ సి. డి. గోపీనాథ్ ఎన్నికైనారు. మొదట మద్రాసులో కేరళతో పోటీ చేస్తుంది. నవంబర్ 19,20,21 తేదీలలో పోటీ జరుగుతోంది.

ప్రపంచ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలనుంచి భారత్ ఉపసంహరించుకొన్నట్లు రియోడి జనీరులో అక్టోబర్ 29 వ తేదీన అధికారపూర్వకంగా ప్రకటించబడింది.

ఇండోర్‌లో జాతీయ పాఠశాలల పోటీల సందర్భంగా సోమవారంనాడు ఈతపోటీలు జరిగినవి. బాలురు ఫైనల్సులో మూడింటిలో బెంగాల్ ప్రథమ స్థానం వహించింది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; రా॥ 9]

శుక్రవారం, నవంబరు 4:

హైదరాబాదు-(ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని 7-15 కె. రాజలక్ష్మి 7-40 (విజయవాడనుండి రిలే) 8-15 హిందీ వా. 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ

మ॥ 12-30 (విజయవాడనుండి రిలే) 1-00 శ్రీ సంసార్ (హిందీ) 1-30 సి హెచ్. భీమశంకరరావు: భయాల్ హంసకంకణి 2-00 సి హెచ్. భీమశంకరరావ్ 2-10 ఉర్దూ వా. 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 3-45 (విజయవాడనుండి రిలే)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉ. నాటిక 7-15 గాంధీ కథ 7-30 మద్రాస్ ఎబలె 9-15 ఉర్దూ వా. 9-30 జానకొట్టు నాటిక 9-45 సి హెచ్ భీమశంకరరావు 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-(బి)

ఉ॥ 6-30 ఎ బలె.

మ॥ 12-30 ఎ బలె 1-00 కె. రాజలక్ష్మి 1-30 ఎ బలె 2-10 వీణ 2-20 వి. ఎస్. లక్ష్మీనారాయణన్ 3-45 ఎ బలె.

సా॥ 6-00 ఎ బలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ బలె 9-15 భక్తి మకరంద్ 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 శుభోదయం 6-40 (హైదరాబాద్ నుండి రిలే) 7-15 హైదరాబాద్ బలె 7-40 (హైదరాబాద్ నుండి రిలే) 8-15 హిందీలో వా.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 జె. సుబ్బలక్ష్మి: వీణ 1-30 లలిత సంగీతం 3-30 లలిత సంగీతం 3-45 మాధ్యమిక పాఠశాలలకు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మద్రాసు బలె 9-15 ఆకాశవాణి వాద్యబృందం 9-30 ఎ బలె 9-45 జె. సుబ్బలక్ష్మి: వీణ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్-(ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7-15 త. వా. 7-30 తిరుచ్చిబలె 7.45 మధుర గీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1 స్త్రీలకు (తమిళం) 1-30 గానమంజరి 1-40 హిం వా 1-50 గీత మంజరి 2 త. వా. 2 ఉన్నతపాఠశాలలకు (తమిళం).

సా॥ 5-30 వేణువు 5-45 (తిరుచ్చి నుండి రిలే) 6 భజన్ 6-05 భజన్ 6-05 ప్రాంతీయ, సెయిదిగళ్ 6-15 (తిరుచ్చి నుండి రిలే) 7-15 త. వా. 7-30 ఎమ్. ఎ. కళ్యాణకృష్ణ భాగవతర్: వీణ 9 కదంబం 9-15 వాద్య గోష్ఠి 9-30 పుదుమలర్ -కొత్తపాటలు 9-45 ఓలేటి వెంకటేశ్వర్లు 10-30 ప్రసార సమాప్తి

మద్రాస్ (బి)

(211.3 మీటర్లు)

6-55 ఎ బలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ బలె.

మ॥ 12 కార్మిక కార్య. (తమిళం) 12-30 ఎ బలె 1 కదంబం 1-40 గాన మంజరి 2 మధురగీతం 2-10 ఎ బలె.

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-30 స్థానిక ప్రకటనలు 6-05 ఎ బలె 6-20 జి. వి. లక్ష్మణన్ 7-15 సంగీత మాల 7-30 ఎ బలె 9-15. ఆంగ్ల ప్రసంగం 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మార్కెటు ధరలు

హైదరాబాద్

హైదరాబాదు, నవంబరు 2: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.

1 సన్నబియ్యం	64/74.00
2 దొడ్డుబియ్యం	50.00/52.25
3 అప్పట్నూ బియ్యం	57/61
4 నంబరు 19 బియ్యం	53.00/54
5 గొట్టిబియ్యం	
6 నెం. 24 బియ్యం	66/67
7 ఎస్. కె. కే. బియ్యం	64.50/66
8 కుసుమబియ్యం	60/61
9 కె 12 బియ్యం	62.50/64.20
10 ఢిల్లీ భోగాలుబియ్యం	61/62
11 తెల్లజొన్నలు	42.75/47.50
12 చాప్తిజొన్నలు	37/44.50
13 పచ్చజొన్నలు	35.00/40
14 పసుపు	102/107
15 కందులు	47.00/50.00
16 ఎర్రకందులు	36.00/44.25
17 పెసలు	42.75/45.90
18 మినుములు	43.50/46.50
19. లంకలు	
20 శెనగలు	45/47.00
21 ఉలవలు	35.75
22 తెల్లము	48.25/55
23 మర్సి	150/210
24 చింతిపండు	60/108
25 ఉర్లగడ్డ	21/25
26 గోధుమలు	60/75
27 ఎర్రగోధుమలు	52/56
28 మక్కగోధుమలు	68/69
29 కుసుములు	67/68.25
30 నువ్వులు	103/125
31 ఇలాతివలుకు చిబ్బువి	70/78
32 ఇలాతిపప్పు పెద్దబి	118/120
33 ఆముదాలు	64/67
34 పత్తిగింజలు	24.75
35 నూనె	19.50/19.75
36 పెద్ద కందిపప్పు	67/72.00
37 చిన్న కందిపప్పు	58.00/62.00
38 మినప్పప్పు	64.00/65.00
39 పెసరపప్పు	58.00/60.75
40 శెనగపప్పు	55.00/56.00
41 సీతశెనగపప్పు	51.70/54
42 లంకపప్పు	37.50/38.50
43 ధనియాలు	107/126
44 ఇలాతికాయ	56/67

బంగారు మార్కెట్

హైదరాబాదు, నవంబరు 2: శ్రీ సముద్రాల రాఘవులు గారిదండ్రయ్య, వెండి బంగారంవర్తకులు. సిద్దియాంబర్ బజార్, హైదరాబాదు. ఫోన్ నెంబరు 4890.

1. బంగారం	134.88
2. అశోకచీపు	135.00
3. సవరను	89.00
4. వెండి 100 తులాలు	222.00
5. చిల్లర తులం	2.25

మద్రాసు

మద్రాసు, నవంబరు

నవరసు (8 గ్రాములు)	రు. 91.00
మైసూరు బంగారం (10 గ్రాములు)	రు. 118.25
మూసా బంగారం (10 గ్రాములు)	రు. 116.25
వెండి దిమ్మెలు రేటు (1 కిలోగ్రామ్)	రు. [illegible]150
వెండి చిల్లరధర (10 గ్రాములు)	రు. [illegible].03

వేరుశెనగ నూనె (226.86 కిలోగ్రామ్) మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా ఎక్స్ పెల్లర్ 3% యస్. యస్. ఎ. రేటు రూ. 434

ఆముదం (226.80 కిలోగ్రామ్)

తిరుపత్తూరు	325

వేరుశెనగపప్పు (240.86 కిలోగ్రామ్)

మొదటిరకం ఎండాకాలపు కొత్తపంట	210

(16.5 కిలోగ్రామ్)

క్విలన్ యం. యస్.	రూ 45-50
ఆరోస్	రూ 44-50
గాజా	రూ 44-50
మిరపకాయలు (1 కిలోగ్రామ్)	2-65

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, నవంబరు 1: డిశెంబరు వాయిదా ధరలు ఈ వేళ ఇలా ఉన్నవి:

ప్రారంభ ధర	31.52
ముగింపు ధర	31.60

బొంబాయి ఆముదం ధరలు

బొంబాయి, నంబరుబరు 1:

ఆముదాలు మే	రు. 176-61
వేరుసెనగ ఫిబ్రవరి	రు. 212-50

ప్రత్యేకరాష్ట్రం కావాలని అస్సాం గిరిజనుల కోర్కె

నెహ్రూ, పంత్‌లతో చర్చలకు ఈనెల 3-వవారంలో ఢిల్లీకి ప్రతినిధివర్గం రాక

కలకత్తా నవంబర్ 1: తమకు ప్రత్యేక రాష్ట్రము ఏర్పాటు చేయాలని కోరేందుకు అస్సాం గిరిజనుల ప్రతినిధులు ఈ నెల 3 వ వారంలో ప్రధాని నెహ్రూ దేశీయాంగమంత్రి శ్రీ పంత్ గార్లను కలుసుకుంటారని అస్సాం అభివృద్ధి, కార్మిక శాఖల మంత్రి శ్రీ కె. బి. త్రిపాఠి నేడిక్కడ ధృవపరచారు.

శ్రీ త్రిపాఠి రాయపూర్ నుండి నేడిక్కడికి వచ్చారు.

"శాసనసభ ఆమోదించిన భాషా బిల్లును మార్చాలనుకునగాని, సవరించేందుకుగాని వెంటనే చర్య తీసుకొనే అవకాశములేదు" అని శ్రీ త్రిపాఠి పత్రికా విలేఖరులకు చెప్పారు.

"అఖిలభారతకాంగ్రెసు సమావేశంలో అస్సాం వ్యవహారాలపై విధిగా చర్చించలేదు. కాని ప్రధాని నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రెడ్డి దేశీయాంగ మంత్రి శ్రీ పంత్ గార్లతో లాంఛనంగా చర్చించాము." అని ముఖ్యమంత్రి శ్రీ చాలిహా డంగం విమానాశ్ర

కమ్యూనిస్టు పార్టీలో తీవ్రమైన విభేదాలు

మాస్కో సమావేశంలో వెల్లడయ్యే సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 31: యుద్ధం అనివార్యమా కాదా? అన్న సమస్యపై మాస్కోలో జరుగబోతున్న అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీల సర్చ సందర్భంలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గానికి ఖచ్చితమైన ఆదేశాలు కేంద్రకమిటీ ఇవ్వలేదని తెలుస్తున్నది. అయితే భారత కమ్యూనిస్టుపార్టీలో ఈ అంశాలపై తీవ్రమైన అభిప్రాయభేదాలు ఏర్పడి వున్నందున ప్రతినిధివర్గంలో వుండే నలుగురు సభ్యులూకూడా వ్యక్తిగతంగా తమ భావాలను వెల్లడించటానికి వీలు కలుగజేశారు. అంటే వీరిలో ఏర్పడివున్న విభేదాలు బాహాటంగా మాస్కోలో వెల్లడి అవుతాయన్నమాట.

ఇంతకూ అసలు ఈవిషయమై చైనా-రష్యాలు తమ విభేదాలను సర్దుబాటు చేసుకునేందుకు ప్రస్తుతం జరుపుతున్న సంప్రతింపులు ఫలించగలవని, విభేదాలు పైకి పొక్కవలసిన పరిస్థితి ఏర్పడదనీ భారత కమ్యూనిస్టుపార్టీ ఆశిస్తున్నందున ఇటువంటి నిర్ణయాన్ని తీసుకోవాల్సి వచ్చిందట. ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ అజయ్ ఘోష్ మాస్కోలో వున్నారు. చైనా, రష్యా, కమ్యూనిస్టు పార్టీ రూపొందించిన పత్రాలను పరిశీలిస్తున్నారట. ఒకవేళ చర్చల సమయంలో చైనా-రష్యాల విభేదాలు అలాగే పరిష్కారం కాకుండా వుంటే సెప్టెంబరులో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం చేసిన తీర్మానాన్ననుసరించి ప్రతినిధివర్గం వ్యవహరిస్తుందట. యుద్ధం అనివార్యమా కాదా? అన్న విషయమై ఈ తీర్మానం సోవియట్‌కే అనుకూలంగా వుందట.

మాస్కోనుంచి తిరిగివచ్చాక వివాదాస్పదమైన సమస్యలపై భారత కమ్యూనిస్టుపార్టీ మరింత స్పష్టంగా తీర్మానం రూపొందించి తన వైఖరిని విశదం చేయగలదని భావిస్తున్నారు.

పార్టీ జాతీయ మండలి, పార్టీ కాంగ్రెసు సమావేశాలు త్వరలో జరుగనున్నాయి. కనుక మాస్కో మహాసభ భారత కమ్యూనిస్టు పార్టీకి చాలా ముఖ్యమైనది. విజయవాడలో వచ్చే ఫిబ్రవరిలో జరుగనున్న పార్టీ కాంగ్రెసులో చేసే తీర్మానాలు భారత కమ్యూనిస్టు పార్టీలోను, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలోను, అధిక సంఖ్యాకుల అభిప్రాయాలేవని తెలుస్తున్నది.

పార్టీ కార్యవర్గం 10 పుటల తీర్మానం ఒకటి రూపొందించిందట. మాస్కో చర్చలు, నిర్ణయాలు, పరిశీలించి తగువిధంగా తీర్మానం చేసేందుకు వీలు కలిగించే నిమిత్తమే ఈ 10 పుటల తీర్మానాన్ని కార్యవర్గం విడుదల చేయకుండా వుంచినట్లు తెలిపచ్చింది.

శ్రీ ఘోష్‌తోపాటు శ్రీయుతులు నంబూద్రిపాద్, డాంగే, భూపేశ్ గుప్త, పి. రామమూర్తి ప్రతినిధివర్గంలో వుంటారు.

మద్రాసు సెయింట్‌జార్జికోటలో మద్రాసుమేయర్ శ్రీ అబ్దుల్‌ఖాదర్ లోక్‌సహాయక సేనాశిబిరానికి ప్రారంభోత్సవంచేస్తున్నప్పటిచిత్రం (ఉపన్యసిస్తున్నారు). శ్రీ సి. ఎస్. లింగనాథ ముదలియార్ (అధ్యక్షులు). శ్రీమతి క్లబ్‌వాలాఝాదవ్ తదితరులను చిత్రంలో చూడవచ్చు.

కాంగో నాయకుల మధ్య ఒప్పందానికి మొబుటూ కృషి

షోంబేతో అటో ఇటో తేలాలని సమితి

పట్టుదల: కటాంగాలో బలూబాలవిజృంభణ

లియోపాల్డ్‌విల్లీ, నవంబరు 1: సైనికశక్తితో ఇక ఎంతమాత్రం అధికారం చెలాయించలేనని గ్రహించిన కర్నల్ మొబుటూ, దేశంలో ఏర్పడిన రాజకీయప్రతిష్టంభన తొలగింపుకు ఏదయినా రాజీమార్గం ఆలోచించాలని చూస్తున్నట్లు తెలిసింది. లుముంబాతోకూడా వప్పందానికి రావాలని ఉద్దేశిస్తున్నాడని నమ్మకంగా తెలిసింది.

మొబుటూ నియమించిన కమీషనరు జనరల్ బొంబోతో గత రెండు రోజుల లోను లుముంబా, షోంబేతో సహా రాజకీయ నాయకులు చాలా మంది ఈ తీరాలు వ్రాశాడట. అంతా కలిసి చర్చించి విభేదాలు సర్దుబాటు చేసుకోవాల్సిందిగా ఆ లేఖల్లో సూచించాడని తెలియవచ్చింది.

మొబుటూను సమితి గురించదు

మొబుటూ సాగించిన సైనిక కుట్రను గుర్తించేదిలేదని సమితి ఖండితంగా చెప్పివేసినంగున మొబుటూ ఇప్పుడు పేట్లు మార్చాడని పరిశీలకులు భావిస్తున్నారు. పైగా పార్లమెంటును పునరుద్ధరించి, యథాప్రకారం రాజకీయ వ్యవస్థ కొనసాగేటులకూడా సమితి మాట్లాడింది. కనుక ఇక తన ఆటలు సాగేటు లేవని మొబుటూ గుర్తించాడు. అందుకే జాతీయ రాజీ సాధక సమావేశం అంటూ ఒకటి జరగాలంటున్నాడు. అలా చెప్తే పోంచేకూడా ఏదో విధంగా కాపాడవచ్చని తెహ తెహ ఆసలుఅక్కడ కటాంగాలో పోంబే రోజులు దగ్గిరపడ్డాయి. బలూబా అల్లర్లను అణచలేకపోతున్నాడు. అందుకే మూడు వారాల క్రితం కొంతి ప్రాంతాన్ని సమితిపాలనకు వప్పగించాడు. కనుక ఆయననుకూడా కటాంగా అధినేతగా గుర్తించ వీలు లేదని సమితి చెప్పివేసింది.

లుముంబా వ్యతిరేక ఆఫ్రికన్ రాజ్యాల సభ

ఇది ఇలా వుండగా మరో వైపున బ్రాజవిల్లీలో ఫ్రెంచి ఆఫ్రికన్ రాజ్యాలు లుముంబా వ్యతిరేక సమావేశం ఏర్పాటు చేస్తున్నాయిట.

లుముంబాకు అనుకూలంగా పనిచేసిన ఆలోఫ్నోసోలో అనే పార్లమెంటు సభ్యుడు స్టాన్లీవిల్లీలో అరెస్టయ్యాడట. ఈయనవద్ద 3 కోట్ల డాలర్లు సొమ్ము దొరికిందంటున్నారు. కాని ఈ వార్తా ధృవపడలేదు.

కటాంగాలోనే గాక, కాంగోలోని ఇతర ప్రాంతాలలో కూడా అనేకమంది విదేశీయులను ప్రవేశపెట్టించి, శాంతి భద్రతలను భగ్నం చేయిస్తూ, సమితి కార్యకలాపాలకు విన్నుగోటు పొడవాలని పోంబే గట్టిగా ప్రయత్నిస్తున్నట్లతోస్తున్నందున, ఆయన వ్యవహారం అవసరమయితే, అటోఇటో, తేల్చుకు తీరాలని సమితి ఉద్దేశిస్తున్నట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలిసింది.

కటాంగాలోని కల్లోల ప్రాంతాల్లో శాంతి స్థాపించి, కాంగో పార్లమెంటు తిరిగి సమావేశం అయ్యే సమయానికి కటాంగా ప్రతినిధులను రాజధానికి తీసుకు రాగలగాలని సమితి గట్టిగా అభిప్రాయ పడుతున్నట్లు కూడా వీరు చెప్పారు.

ఈ తీర కటాంగాలో బలూబా తెగల విప్లవాన్ని పోంబే అణచలేక పోతున్నాడు. వారి నాయకుడు జాసెన్ సెండ్వే తన స్వస్థలానికి పోవటానికి సమితి అనుమతించింది. ఈయన సమితికి శాంతిభద్రతల సంరక్షణలో తోడ్పడగలరని భావిస్తున్నారు.

సైనికులకు జీతాలు చెల్లించడానికి డబ్బు ఇప్పించమని మొబుటూ మరోసారి అభ్యర్థించగా, సమితి తిరిగి నిరాకరించిందని తెలిసింది. పోంబే-మొబుటూ-కసవుబూల సమావేశంతోనం సైనికులు ఎదురుచూస్తున్నారు.

ఉత్తర కటాంగాలో విషమ పరిస్థితి

షోంబేకార్యక్రమానికేపేష్టం

ఎలిజబెత్‌విల్లీ, నవంబరు 1: ఉత్తర కటాంగాలో పరిస్థితి మహోద్రిక్తంగా వున్నదని ఐక్యరాజ్యసమితి అధికారి ఒకరు నిన్న ఇక్కడ వెల్లడించారు. అది ఇంకా తీవ్రరూపం దాల్చే ప్రమాద సూచనలు కన్పిస్తున్నవి.

కామినాకు ఉత్తరంగా 200 కిలోమీటర్ల దూరంలోవున్న కబాంగోలో నేకాకబలూబావారి తిరుగుబాటు జరిగిన ప్రాంతాలలో సయితం పరిస్థితి విషమంగా వున్నట్లు వినికిడి.

దక్షిణ కటాంగాకు నిన్న వెళ్లివచ్చిన కటాంగా అధ్యక్షుడు పోంబే తన ప్రయాణాన్ని విరమించుకొన్నాడు. కల్లోల ప్రాంతాలలో పరిస్థితి యింకా విషమించగలదని ఆయన భావించడమే అందుకు కారణమంటున్నారు.

ఘనాదళాలపై ఫిర్యాదు

దక్షిణకసాయి ఉపప్రధాని శ్రీ పాల్ కటాంగారాష్ట్రంలోని సమితి ఉన్నతాధికారి శ్రీ ఇవన్ బ్రెండ్సెన్‌ను నిన్న కలుసుకొని సమితికి చెందిన ఘనాదళాలను వెంటనే తరలించాలని కోరారు. ఘనాదళాలరాక వల్ల కసాయిలో పరిస్థితి విషమించిందని శ్రీ పాల్ ఆరోపించారు.

శ్రీ గంటి చంద్రశేఖరశాస్త్రి
ఆంధ్రప్రదేశ్ హైకోర్టు
కొత్త న్యాయమూర్తి

6500 రూపాయలు తినిన 87 కోళ్లు

త్రిచేంద్రం, నవంబరు 1: కేరళలో ఏర్పాటు చేయబడిన ఒక కోళ్ల కేంద్రం నిర్వహణక్రింద సాలీనా ఆరువేల అయిదువందల రూపాయలు ఖర్చయింది. ఈ కేంద్రంలో ఉన్న కోళ్ళు 87 మాత్రమే.

ఈ కేంద్రం ఏర్పాటు చేయటానికి 62 వేల రూపాయలు ఖర్చయింది.

కేరళ ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఇ. పి. పౌలోస్ ఈ విషయాన్ని వివరిస్తూ ఈ కేంద్రంలో విద్యుచ్ఛక్తి నీరూ తదితర సౌకర్యాలు లేవనీ, అవన్నీ ఏర్పాటుచేసిన తరువాతకాని ఈ కేంద్రం ఎలా కృషి చేయగలుగుతుందో చెప్పలేమనీ అన్నారు.

పంచాయతీలకు ఇతోధిక అధికారాలు

బాధ్యతలుసరిగానిర్వర్తించిఆదర్శప్రాయం కావాలని ఉపముఖ్యమంత్రి ఉద్బోధ

హైదరాబాదు, నవంబరు 1: ప్రజల హృదయపూర్వక సహకార సంపత్తి ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ప్రవేశపెట్టిన ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణం మహత్తర విజయాన్ని సాధించగలదనే ఆశిస్తున్నాను అని ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు హైదరాబాదు జిల్లాలోని బుద్వేలు పంచాయతీ సమితిలో పంచాయతీ రాజ్య దినోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఉత్సవాలకు హైదరాబాదు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు డా. ఎన్. ఎమ్. లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ రంగారెడ్డి ఇలా ఉద్ఘాటించారు:

"పంచాయతీలకు ఇంకా ఎక్కువ అధికారాల నీయటం జరుగుతుంది కాబట్టి తమ తమ గురుతర బాధ్యతలను ఇప్పటినుంచే వహించటానికి ప్రజలు సంసిద్ధులు కావాలి.

"ఆప్పటిలో ముఖ్యమంత్రిగా ఉన్న శ్రీ నీలం సంజీవరెడ్డి తీసుకున్న సాహసచర్యే ఈ అధికార వికేంద్రీకరణ అమలు పథకం.

"పేదరికాన్ని మట్టుపెట్టి, నిరక్షరాస్యతను నిర్మూలించటానికి తగిన కార్యక్రమాలను తృతీయ ప్రణాళికలో రూపొందించటం జరుగుతుంది.

పంచాయతీ రాజ్యపథకాలను తమ తమ రాష్ట్రాలలోకూడా ప్రవేశపెట్టటానికి ఆయా తమవు తూన్న ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా తయారయేందుకు గ్రామపంచాయతీలు తగినంత అభివృద్ధిని సాధించగలవనే ఆశిస్తున్నాను."

ఉపముఖ్యమంత్రికి ముందుగామాట్లాడుతూ డా. లక్ష్మీనరసయ్య పంచాయతీలు అతిపటిష్ఠంగా పనిచేయటం బహుళ ప్రయోజకరంగా ఉన్నదని అన్నారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన మాజీముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి ఆయన అభినందనాలు సమర్పించారు.

ఉపముఖ్యమంత్రికి, జిల్లాపరిషత్తు అధ్యక్షునికి బుద్వేలు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ బాసిలాల్ స్వాగతం చెప్పారు.

ఇప్పుడు మిడిల్ స్కూల్ గారూపొందిన బుద్వేలు ప్రాథమిక పాఠశాలకు విస్తరణగా నిర్మించబోయే బ్లాక్‌కు ఉపముఖ్యమంత్రి పునాది రాయివేశారు.

జిల్లాపరిషత్తులకు ఆర్థిక సహాయం

—ఉపముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 2: ఆంధ్రప్రదేశ్ అవతరణ చతుర్థ వార్షికోత్సవము, పంచాయతీరాజ్య ప్రథమ వార్షికోత్సవమూ నిన్న రాష్ట్రమంతటా వైభవంగా జరిగాయి.

ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి హైదరాబాదుజిల్లా బోలారంలో ఉత్సవాలు ప్రారంభిస్తూ ప్రభుత్వం అన్ని జిల్లాపరిషత్తులను సమదృష్టితో చూస్తూ, కావలసిన ఆర్థిక సహాయం చేస్తుందని హామీఇచ్చారు.

ప్రణాళికశాఖామంత్రి శ్రీ పి. రంగారెడ్డి ఆదిలాబాదులోను, ఆంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ ఎం. నరసింగరావు మహబూబ్ నగర్‌లోనూ, సంఘ సంక్షేమశాఖమంత్రి శ్రీమతి మసుమా బేగం గంగారెడ్డిలోనూ ఉత్సవాలు ప్రారంభించారు. గ్రామాలలో యువజనదళాలు వీధులు శుభ్రపరచే కార్యక్రమాన్ని నిర్వహించాయి.

రాజధానిలో జాతీయ సౌభ్రాతృత్వ సంస్థ కేంద్రసంఘం అధ్వర్యాన నిన్న సాయంత్రం సరోజినీదేవి హాలులో రాష్ట్రావతరణ, పంచాయతీ దినోత్సవాలు జరిగాయి.

పిన్నవయస్కులైన బాలబాలికల వినోది వేషధారణతో, రెండుగోజుల ఉత్సవకార్యక్రమాలు ప్రారంభమైనాయి. రంగు రంగుల దుస్తులధరించి బాలబాలికలు విన్యాసాలు జరిపి ప్రేక్షకులకు వినోదం కల్పించారు.

బ్రహ్మానందరెడ్డి (ఆర్థికమంత్రి) సతీమణి శ్రీమతి రాఘవమ్మ, వినోదవేషధారణ ఉత్సవానికి అధ్యక్షత వహించి, పిల్లలకు బహుమతులు పంచిపెట్టారు.

జాతీయ సౌభ్రాతృత్వ సంస్థ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్ బాపుజీ కూడా ఈ కార్యక్రమానికిహాజరైనారు.

ఉర్దూలో తెలుగు సాహిత్య చరిత్ర

భారతప్రధాన న్యాయమూర్తి ఆవిష్కరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 1: రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజారావు, శ్రీమతి జీనత్ సజీదాగారలు ఉర్దూలో వ్రాసిన తెలుగు సాహిత్య చరిత్రనూ, శ్రీ కృష్ణరావు తియారుచేసిన తెలుగూ ఉరుదూ నిఘంటువునూ భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా నేడు ఆవిష్కరించారు.

ఈ రెండు గ్రంథాలనూ అంజుమాన్ తరాక్వీ ఉర్దూ సంస్థవారు ప్రకటించారు.

ఈ సందర్భంగా స్థానిక ఉర్దూ హాలులో జరిగిన ఉత్సవసభకు పద్మభూషణ డాక్టర్ ఘులాంయజ్దాని అధ్యక్షత వహించారు. న్యాయమూర్తులు శ్రీ చంద్రారెడ్డి, శ్రీ సంజీవరావు నాయుడు, ఉరుదూ తెలుగు కవులూ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఉరూభాషాసేవచేసిన పదిమంది ప్రముఖ ఉరుదూ కవులకు సాహిత్య అకాడమీవారి ధనరూపమైన బహుమతులను భారత ప్రధాన న్యాయమూర్తి ఆయా కవులకు అందచేశారు.

హైదరాబాద్‌లో అంజుమాన్ తరాక్వీ సాహిత్య అకాడమీలు పరస్పరసహకారంతో కృషిచేస్తున్నందుకు శ్రీ సిన్హా ప్రశంసించారు.

బహుమాన గ్రహీతలను న్యాయమూర్తి ప్రస్తుతించారు.

అంజుమాన్ సంస్థ కార్యదర్శి శ్రీ హబీబుర్ రెహమాన్ తమ స్వాగతోపన్యాసంలో అంజుమాన్ ఉరుదూ కళాశాలను నిర్వహిస్తున్నదనీ, ఉరుదూ, తెలుగు భాషలలో పరిశోధనలను సాగిస్తున్నదనీ అన్నారు. ఉరుదూను అభిమానించేవారి ధనసహాయంతో ఉరుదూహాలు నిర్మాణం జరిగిందనీ, ఇందుకుగాను భారతప్రభుత్వం 50 వేల రూపాయలను విరాళం ఇచ్చిందనీ ఆయన వెల్లడించారు.

తెలుగు సాహిత్యంలోని అత్యుత్తమ రచనలను ఉరుదూలోకి భాషాంతరీకరింపచేయటానికి అంజుమాన్ ఒక పథకాన్ని తయారుచేసిందని ఆయన అన్నారు.

శ్రీ రామానుజరావ్ అకాడమీ నివేదికను సమర్పిస్తూ జనవరి నెలనాటికి అకాడమీ ఒక తెలుగు నిఘంటువునూ, తెలుగులో ఒక సాంకేతికపదాల పుస్తకాన్నీ ప్రచురించగలదని అన్నారు.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ యాజ్దానీ మాట్లాడుతూ వివిధ భాషలమధ్య శత్రుత్వం తగదని అన్నారు.

సియాసత్ దినపత్రిక సంపాదకులు అబీదాలీఖాన్ వందనసమర్పణ చేశారు.

సాహిత్య అకాడమీ బహుమతులు పొందిన ఉరుదూకవులు శ్రీయుతులు ముక్దుం మొహిద్దీన్, ఖుర్షీద్ అహ్మద్ జామై, సులేమాన్ అరీబ్, సాక్తమ్‌కౌనత్, ఇబన్ అహ్మద్ అతాబ్, వహీద్ అఖ్‌తార్ ఇక్బాల్ మటీన్, జీలానీ బాను, వజీదా తబస్సుమ్ వైఫామ్ వాహిమి. శ్రీముక్దుమ్, శ్రీ వాహిమిలకు 500 రూపాయలూ, మిగిలినవారికి 300 రూపాయిలూ బహూకరించబడినాయ్.

శ్రీ వాహిమి తులసీరామాయణాన్ని ఉర్దూలోకి భాషాంతరీకరించారు.

కాంగ్రెసు పార్టీలలో వివాదాలనుసహించం

3 లేక 4 నెలల్లో పరిష్కరించి వేస్తామని సంజీవరెడ్డి ప్రకటన

రాయపూర్, నవంబరు 1: వివిధ రాష్ట్రాలలోను కాంగ్రెసు పార్టీలలో ఏర్పడిన తగాదాలు మూడు నాలుగు నెలల్లో పరిష్కారం అయిపోవచ్చనే ఆశను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి వెలిబుచ్చారు.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ అంతఃకలహాలు సంస్థకేగాక మొత్తము దేశానికి అరిష్టమని ఆయన అన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇలా అన్నారు: "ఈ తగాదాల పరిష్కారమునకు ప్రత్యేక సంఘాలు ఏమీ అవసరంలేదు. ఇప్పుడున్న ఏర్పాట్లే చాలు. కాంగ్రెసు వాదులు కాంగ్రెసు సిద్ధాంతాలను విస్మరించి రాజకీయపదవులకోసం కాలాన్ని వృథాచేస్తున్నారు.

ఈ పరిస్థితి ఎంతోకాలము సహించటానికి వీలులేదు. ప్రతి రాష్ట్రములోను ఈ తగాదాలను పరిష్కరించారిచాలని అఖిలభారత కాంగ్రెసు సంఘంవారు చాలా పట్టుదలగా వున్నారు. సంస్థను బలహీనం చేస్తున్న ఈ తగాదాలు మూడు నాలుగు నెలల్లో అంతమైపోతాయి. ఈ సందర్భములో వివిధ రాష్ట్రాలలోని పార్టీ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నాను" అన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానముగా తనకు పార్టీలోని పార్లమెంటరీ విభాగము, వ్యవస్థతోను సంబంధము అనుభవము వున్నదని, సహకారము సామరస్యసాధనకు ప్రత్యేక కార్యక్రమాలు అవసరం లేదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

కాంగ్రెసులోని ఈ రెండు విభాగాలను సడుపుటకు ఇప్పుడున్న ఏర్పాటు చాలునని, వానిని సరిగా అనుసరిస్తే వివాద కారణము వుండదని కూడా అన్నారు.

భావనగర్ కాంగ్రెసు మహాసభలలో వచ్చే సాధారణ ఎన్నికల ఏర్పాట్లు గూర్చి, ప్రజానీకమునకు ప్రజాస్వామ్య చైతన్యము కలిగించుట గూర్చి కాంగ్రెసు కార్యవర్గమువారు చర్చించగలరని కాంగ్రెసు అధ్యక్షుడు తెలియజేశారు.

ప్రచారము చేసుకొనుటకు అభ్యర్థులకు తగిన వ్యవధి నివ్వాలని పార్టీ భావిస్తున్నట్లు, అభ్యర్థుల జాబితాను వెల్లడించేవరకు వేచివుండక స్థానిక సంఘాలు ప్రచారం ప్రారంభించవచ్చని కూడా తెలియజేశారు.

పురపాలక సంఘ కమిషనర్ శ్రీ షేక్ పరీఖ్, ఆలూరు చేనిక్ శిక్షణ పాఠశాల హెడ్ మాస్టరుగా వుండిన శ్రీ డి. వెంకటేశ్వర్లు పై కేసుల విచారణకు ప్రత్యేక జడ్జీగా నియమించారు.

శ్రీ కె. రంగారావును కృష్ణాజిల్లాలో (ప్రథమశ్రేణి మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ సయ్యద్ మెయినుద్దీన్‌ను శెలవు అనంతపురం సబ్ డివిజన్‌లో శ్రీ పి. జగన్‌మోహన్ స్థానే డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా నియమించారు.

శ్రీ రాయ్ పృథ్వీరాజ్‌ను అక్టోబరు 15 నుండి 1961 జనవరి 14 వరకు గ్రామీణ విశ్వవిద్యాలయం ప్రత్యేకోద్యోగిగా కొనసాగించుటకు మంజూరు చేశారు.

డాక్టరు రాయ్ బిజరాజ్‌ను మలకపేట ప్రభుత్వ పోలీసు ఆస్పత్రి సివిల్ సర్జనుగా బదిలీ చేశారు.

హైదరాబాద్, నవంబరు 1: ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నవంబరు 6 వ తేదీన పటాన్‌చేరు వెళ్లి ఆ రాత్రికే తిరిగి వస్తారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, నవంబరు 1: శ్రీ టి. యిల్. శంకరన్‌ను గిరిజన సంక్షేమ పరిపాలనా నివేదిక పని పూర్తి అయిన తరువాత రివిన్యూశాఖలో అండర్ శెక్రటరిగా నియమించారు.

సమాచారశాఖ డైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర్‌కు నవంబరు 14 నుండి డిసెంబరు 17 వరకు 34 రోజులు శెలవు మంజూరు చేశారు.

శ్రీ వి. సుందరేశన్ సాధారణ పరిపాలనాశాఖ డిప్యూటి శెక్రటరీ సమాచారశాఖ డైరెక్టరు విధులను కూడా నిర్వహిస్తారు.

ఉరూ దినపత్రిక 'అమర్ భారత్'

ముఖ్యమంత్రిచే ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1: ప్రజలకు వార్తలనుఅందించుటమేగాక ప్రజాభిప్రాయాన్ని సక్రమమైన మార్గంలోకి మళ్లించవలసిన బాధ్యత కూడా నేడు పత్రికలపైన వున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య అన్నారు. పరిపాలనలోని లోపాలను మూపెట్టి సరిదిద్దించవలసిన పని కూడా పత్రికలపైన వున్నదన్నారు.

ఇవాళ ఉదయం హైదరాబాద్‌లో ఎనిమిదవ ఉర్దూ దినపత్రిక 'అమర్ భారత్'కు ప్రారంభోత్సవం చేస్తూ ప్రభుత్వమే సరియైన విధానాలను అనుసరిస్తున్నదా లేదా, లక్ష్యసిద్ధికి అనుగుణముగా వ్యవహరిస్తున్నాం లేదా అనే విషయాలను గూడా పత్రికలు పరిశీలించాలని ముఖ్యమంత్రి చెప్పారు. సమావేశానికి శాసన పరిషత్ అధ్యక్షుడు శ్రీ మాడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు.



మైసూరు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

బళ్ళారి డివిజన్ పి. డబ్ల్యు. డి.లో నిల్వవున్న ఖాళీ తారుడ్రమ్ములు

బహిరంగ వేలం అమ్మకము

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచేగాని లేక వారి ప్రతినిధిచేగానిక్రింద తెలుపబడిన లేదీలయందు, స్థలములయందు బహిరంగవేలములో ఖాళీ తారుడ్రమ్ములను అమ్మబడునని యీ ప్రకటనద్వారా ప్రజలందరి ఎరుకకు తెలుపడమైనది.

వరుస నెం.	వేలంజరుగు స్థలముపేరు	వేలంసరకు పేరు	సరకుసంఖ్య (సుమారు)	లాటు సంఖ్య	వేలము తేదీ	వేలము కాలము
1.	గడిగనూరు, పి.డబ్ల్యు. డి. సెక్షన్ ఆఫీసు	ఖాళీతారు డ్రమ్ములు	800	ఒకలాటు	7-11-60	సా 4 గం
2.	హర్పనహల్లి పి. డబ్ల్యు. డి. సబ్ డివిజన్ ఆఫీసు	do	1000 1000 1000	లాటు ఒకటి లాటు రెండు లాటుమూడు	15-11-60	,, 8 గం
3.	మరియమనహల్లి, పి. డబ్ల్యు. డి. సెక్షన్ ఆఫీసు	do	1000 500	లాటు ఒకటి లాటు రెండు	8-11-60	ఉ॥ 10 గంటలు
4.	సిరిసప్ప, పి. డబ్ల్యు. డి. సబ్-డివిజన్ ఆఫీసు	do	400	ఒకలాటు	5-11-60	ఉ॥ 10
5.	పి. డబ్ల్యు. డి. సబ్-డివిజన్ ఆఫీసు, కుడ్లిగి	do	400	ఒకలాటు	11-11-60	సా॥ 3 గం
6.	పి. డబ్ల్యు. డి. సెక్షన్ ఆఫీసు, కొట్టూరు	do	200	ఒకలాటు	17-11-60	ఉ॥ 10

వేలము వివరములు

1. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, బళ్ళారి డివిజన్‌వారు, ఏ కారణములను తెలుపకనే వాటిని అంగీకరించు లేక నిరాకరించు అధికారముగలిగి యున్నారు.

2. వేలము పైనతెలిపిన లాట్లప్రకారము జరుపబడును. ఇది నికరముగా నుండగలదు.

3. పాటలో పాల్గొనదలచినవారు, పాటయందు పాల్గొనుటకుముందే షరతులన్నియు క్రమముగా చూచుకొనవలెను. తరువాతవచ్చే ఎట్టిఆక్షేపణలు గమనింపబడవు.

4. పాటలో పాల్గొనని చెప్పుముందుగా ప్రతి పాటదారు ఎర్నెస్టు సొమ్ము క్రిందరొక్కముగా రు50/-లను వేలంజరిపే ఆఫీసర్ గారివద్ద చెల్లించవలెను. పాట ముగియగానే, పాటలో విజయముపొందని పాటదార్ల సెక్యూరిటీ డిపాజిటు మొత్తములు వెంటనే వాపసు చేయబడును.

5. వేలము ముగియగానే, విజయవంతులైన పాటదార్లు పాటమొత్తంలో 1/4 వంతు సొమ్మును-సెక్యూరిటీ డిపాజిటుతో చేరినమొత్తం-చెల్లించవలెను. అట్లు చెల్లించకున్నచో: పాటకాలంలో చెల్లించిన ఎర్నెస్టుసొమ్ము ప్రభుత్వము స్వాధీనపర్చుకొనును.

6. వేలముపాట అంగీకరించినట్లు పాటదారునకు సమాచారము అందగానే ఒక పక్షము దినములలోగా కొనబడిన ఖాళీ ఆస్ఫాల్టుడ్రమ్ములను తీసికొని పోవలెను. ఎవరికైన ఈగడువు పొడిగింపు కావలసినచో అది పూర్తిగా బళ్ళారి డివిజన్ పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారే చేయవలెను.

7 (ఎ) పాటలో డ్రమ్ములను కొన్నవారికి, పాట ఖాయపర్చినట్లు వర్తమానము అందిన ఎనిమిదిదినములలోగా వారు నిల్వమొత్తమును పూర్తిగా చెల్లించి, తన స్వంతఖర్చులపై డ్రమ్ములను తీసికొనిపోవుటకు ఏర్పాట్లు చేసికొనవలెను.

7 (బి) పాటమొత్తము పూర్తిగా చెల్లించి డ్రమ్ములను తీసికొనిపోకున్నను, ఏడుదినములలోగా తీసికొనిపోకున్నను వాని భద్రతవిషయమై ఈ డిపార్టుమెంటు ఎట్టిబాధ్యత వహించదు. ఇంకా ఇతర వివరములు కావలసియున్నయెడల, వానిని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఆఫీసునుండిగాని, లేక అసిస్టెంటు ఇంజనీరువారి ఆఫీసునుండిగాని ఆఫీసు పనివేళలలో తెలిసికొనవచ్చును.

8. వేలము రాయచూరు సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరువారి ఆమోదమునకు లోబడియుండును.

9 వేలమునందు విజయముపొందిన పాటదారు గు 1 సాంపుపత్రములపై 6, 7 షరతులను లిఖితపూర్వముగా ముచ్చటికా[illegible]

ఆర్. [illegible]
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.

గంటల పంచాంగం

కార్తీరినాము సం॥ కార్తీక శు॥ పూర్ణిమ
1960 నం॥ నవంబర్ 3 గురువారం
శు॥ పూర్ణిమ సా॥5-27 అశ్విని ప. 9-13
శేష వర్జ్యం 6-46 రు. వర్జ్యం సా. 7-12 ల 8-52 కు.
బ॥ పౌర్ణమి నవంబర్ 4 శుక్రవారం
శు॥పౌర్ణమి సా.5-52భరణి ప. 10-10
వర్జ్యం రా. 10-53 ల 12-35 కు.

ఆంధ్రపత్రిక

ఎదులేయని యొనరించిన
పరవర యుపేయము రన మనంబున కగు దా
వారులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

కార్తీరినాము సం॥ కార్తీక శు॥ పూర్ణిమ
గురువారం

అధికార వికేంద్రీకరణ

రాష్ట్రంలో పంచాయతీ రాజ్యస్థాపన అంటూ ప్రారంభం అయిన తర్వాత జిల్లాపరిషత్తులకు, పంచాయతీసమితులకు కొన్ని అధికారాలను ప్రభుత్వం అప్పగించింది. ఈ అధికారాలు, పూర్వపు జిల్లా బోర్డులకు, పూర్వపు పంచాయతీలకు వున్న అధికారాలకంటే అధికమైనవా? న్యూనమైనవా? అన్న ప్రశ్న ఇక్కడ లేనేలేదు. ఎందుచేత నంటే ఆ పూర్వపు స్థానికసంస్థల ఏర్పాటుకు ఇప్పటి ఈ స్థానిక సంస్థల ఏర్పాటుకు మధ్యఎంతో తేడా వుంది. అంతేగాక, అవి ఏర్పడివున్న పరిస్థితులు, ఇవి ఏర్పడివున్న పరిస్థితులు ఒక్కటి కాదు. అందువల్ల వాటికి, వీటికి సంబంధం లేదు.

1959 జిల్లా పరిషత్తుల చట్టంలో ఈ పరిషత్తులకు ఎటువంటి అధికారాలు వుండేది నిరూపించబడివుంది. జిల్లాలోని పంచాయితీ సమితుల బడ్జెట్టులను పరిశీలించడం, ఆమోదించడం; కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన అప్పులను, గ్రాంటులను పంచాయతీ సమితులకు, బ్లాక్ ప్రాంతాలకు పంచడము; బ్లాక్ ప్రాంతాలు తయారుచేసిన అభివృద్ధి కార్యక్రమాలను సంయోజితంచేసి, మొత్తం జిల్లా అంతకు ప్రణాళికలను తయారు చేయడమూ; రెండు, అంతకన్న అధికము అయిన బ్లాక్ ప్రాంతాలలో సమానంగా సాగుతున్న కార్యక్రమాలు, ప్రాజెక్టులు, స్కీములు, ఇంకా ఇతరపనులు, సరిగ్గా జరుగుతూవుండేట్లు చూడడము; పంచాయతీ సమితుల యొక్క కార్యక్రమాలను తణిఖీ చేస్తూ వుండటము; జిల్లాలలో స్థానిక సంస్థలుగాని, ప్రభుత్వంగాని నిర్వహిస్తున్న కార్యక్రమాల విషయంలో ప్రభుత్వానికి సలహాలు ఇస్తూవుండటము; పంచాయితీలు, పంచాయితీ సమితులకు మధ్యపనులను ఎట్లా విభాగిస్తే బాగుంటుందో ప్రభుత్వానికి తెలియజేస్తూ వుండటము; మొదలైన అధికారాలు ఈ చట్టంప్రకారం జిల్లాపరిషత్తులకు లభిస్తున్నాయి.

అయితే, ఇందులో ఇంకో విశేషం వుంది. ఈ జిల్లా పరిషత్తులచట్టం 47 వ సెక్షను 6, 7 సబ్ సెక్షన్‌లలో ప్రభుత్వం మరికొన్ని అధికారాలను ఈ పరిషత్తులకు అప్పగించవచ్చునని, అట్లా ఆ అధికారాలను అప్పగించినప్పుడు వాటినిఅవిపాలిస్తూ, నిర్వహిస్తూవుండాలని వుంది. ఆ అధికారాలు రెండు రకాలుగా పేర్కొనబడినాయి. (1) నన్నులు, పన్నులు విధించే అధికారం. (2) అభివృద్ధి కార్యక్రమాలకు, వాటి నిర్వహణకు సంబంధించిన అధికారం. ఇప్పుడు పంచాయతీ రాజ్యస్థాపన ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాపరిషత్తులకు, ఈ చట్టాన్ని అనుసరించి, ఈ రెండు రకాల అధికారాలలోను, రెండో రకం అధికారాలను కొన్నింటిని అప్పగించింది. ఆ అప్పగిస్తున్న అధికారాలు ఏమిటో, అక్టోబరు 30 న అసాధారణ గెజెట్ లో ప్రకటితం అయినాయి. ఇందులో కొన్ని అధికారాలుఅధికారంతో కూడినవి; కొన్ని పర్యవేక్షణ మాత్రాలయినవి. అసలు అధికారాలలో బ్లాకులకు ఋణాల పంపకము, ఎరువుల పంపకము, పంపుసెట్లు, ఆయిల్ ఇంజనులు పంపకము మొదలైన పనులు వున్నాయి. అయితే ఈ అధికారం కొత్తదేమీ కాదు. చట్టం ప్రసాదించిన అధికారాలలోనే వుంది. కాని ఈ ప్రకటనవల్ల, ఏయే సందర్భాలలో జిల్లాపరిషత్తుల అధికారం చెల్లుతుందో, విశదం అవుతున్నది.

పాఠశాలల నిర్వహణం విషయంలోను, లఘు పరిశ్రమల శిక్షణ విషయంలోను, ఉత్పత్తి కేంద్రాలనిర్వహణ విషయంలోను మరికొన్ని అధికారాలు కూడా జిల్లాపరిషత్తులకు లభిస్తున్నాయి. ఈ అధికారాలు, నిజం ఆలోచిస్తే, చాలినవి కాకపోవచ్చు. కాని, పరిపాలనా వికేంద్రీకరణకు ఈ విధంగా అంకురార్పణ జరగడం అల్పమైన విషయంకాదు. అందులోను ప్రణాళికా నిర్వహణలో, ఈ పరిషత్తుల స్థానం క్రమక్రమంగా ఎట్లాగూ వృద్ధిపొందవలసివుంటుంది. అందువల్ల మరికొన్ని అధికారాలను ఈ పరిషత్తులకు అప్పగించినందువల్ల వచ్చే నష్టం ఏమీ లేదు. పరిషత్తులలో వారు అనుభవజ్ఞులు కారనే వాదం నిల్వదు. అది దేశంలో సర్వేసర్వత్రా వుండనే వున్నది. పైగా పరిషత్తుల కార్యక్రమ నిర్వహణలో, కలెక్టరు, మొదలైన ఉద్యోగుల సంబంధం ఎట్లాగూ వుండనే వుంటుంది. తద్వారా ప్రభుత్వం తన అధికారాన్ని ఈ సంస్థల్లో చెల్లించుకుంటూనే వున్నది. కాబట్టి, ముందుముందు, ఈ పరిషత్తులకు ఇంకా అధికారాలు ఇచ్చినందువల్ల నష్టం ఏమీ లేదు. ఈ విషయంలో బ్రిటిష్ స్థానిక సంస్థలను చూచి మనం నేర్చుకొనవలసి వున్నది చాలా వుంది. అక్కడ ప్రభుత్వం ఈ సంస్థలకు సహాయం చేయడంతో, చట్టంలో వున్న ప్రకారం వాటిని శాసించడంతో సరిపెట్టుకుంటుంది. తక్కిన సర్వాధికారాలు ఈ స్థానికసంస్థలచేతుల్లో వుంటాయి. ప్రజాస్వామ్యం జనసామాన్యంలోకి ఎక్కాలంటే, ఇంతకన్నా వేరుమార్గం లేదు.

శాసనసభను అలజడి చేసిన శస్త్రచికిత్స

ట్రివేండ్రం, నవంబరు 1: స్థానిక ఎస్. ఎ.టి. హాస్పిటల్‌లోని ఒక రోగికి ఒకే వారంలో రెండు అపరేషన్‌లు జరుగటం కేరళశాసనసభలో కొంత సందడి నాన్ని కలిగించింది.

మొదటి ఆపరేషన్ జరుగుతున్న కాలంలో డాక్టర్ పొరపాటున తన కత్తిని రోగి శరీరంలో వదలివేసి ఆవిషయం మరిచిపోయాడనీ ఆకత్తిని తిరిగి తీసుకోవడానికి రెండవ ఆపరేషన్ జరిగిందనే విషయం నిజమేనా అని ఒక పి.ఎస్.పి. శాసనసభ్యుడు కేరళ ఆరోగ్యమంత్రి శ్రీ వి. కే. వేలప్పన్‌ను ప్రశ్నించగా ఆ విషయం నిజంకాదని ఆయన సమాధానం ఇచ్చారు.

ప్ర: ఈ అపరేషన్‌కు సంబంధించిన పత్రాలు హాస్పిటల్‌నుండి అదృశ్యమవటం నిజమా, కాదా.

స: మీ కందిన సమాచారం తప్పు.

రోగికానీ ఆమె బంధువులు కానీ ఈ విషయంలో ఏవిధమైన ఫిర్యాదూ చేయనందువల్ల ప్రభుత్వం విచారణకు పూనుకోలేదనికూడా ఆరోగ్యమంత్రి వివరించారు.

కేవలం ప్రభుత్వము రిజర్వుబ్యాంకుల చర్యవల్ల పరల తగ్గింపు సాధ్యంకాదు

అందరూ సహకరించి ఉత్పత్తి పెరిగేట్లు చేయాలని

హెచ్. వి. ఆర్. అయ్యంగార్ స్పష్టీకరణ

మద్రాసు, నవంబరు 2: రిజర్వు బ్యాంకి గవర్నరు శ్రీ హెచ్. వి. ఆర్. అయ్యంగార్ నిన్న సాయంకాలం జార్జి టౌనులోని గోఖలే హాలులో జరిగిన సభలో ప్రసంగిస్తూ జీవనాభివృద్ధి కార్యక్రమాలకు అవరోధం కలగకుండాను, కరెన్సీనోట్ల చెలామణి పెంపుదల శృతిమించకుండాను దేశం ఆర్థిక విధానాలను సమన్వయపరచవలసిన బాధ్యత ప్రభుత్వం, రిజర్వుబ్యాంకి ప్రధాన కర్తవ్యంగా వుందన్నారు. ఇందులో భారత ప్రభుత్వానికి, రిజర్వుబ్యాంకికి మధ్య సంబంధాలు "ఉత్తమంగా" వున్నాయన్నారు.

కరెన్సీనోట్ల చెలామణిని ఎంతగా పెంచాలనే విషయంలో రిజర్వుబ్యాంకి సలహాను భారత ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తున్నదనికూడా అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ మద్రాసు శాఖ ఆస్థానాన జరిగిన ఈ సభలో ప్రసంగిస్తూ శ్రీ అయ్యంగార్ వివరించారు. తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఉద్దేశించిన కరెన్సీనోట్ల చెలామణి పెంపువల పరిమితి జర్యుబ్యాంకి సూచించినదే నన్నారు. కొన్ని పరిణామాలను మనస్సులో ఉంచుకొని, పన్నులద్వారా హెచ్చు మొత్తాన్ని సమకూర్చాలనే ప్రాతిపదికపై ఈ సూచనను రిజర్వుబ్యాంకి చేసిందన్నారు.

ద్రవ్య స్థిరత్వంకోసం కరెన్సీనోట్ల హెచ్చు చెలామణిని అరికట్టడంలో ప్రభుత్వానికి వస్తున్న చిక్కు అ నేది ఇందుకు సంబంధించిన విధానంలోను, దృక్పథంలోను రిజర్వు బ్యాంకితో వచ్చిన విభేదంవల్ల కాక, ప్రారంభించిన పథకాలను మధ్యలో తీవ్రమైన నష్టానికి గురికాకుండా నిలిపివేయడానికి వీలులేనందునే ఈ చిక్కు వస్తున్నదన్నారు. పన్నుల విధానను నేటి పూర్తిగా ప్రభుత్వ బాధ్యతకు, ద్రవ్య విధానము నేటి పూర్తిగా రిజర్వు బ్యాంకి బాధ్యతకు సంబంధించినదిగా వుండటం ఇందులో రిజర్వుబ్యాంకిని ఒక స్వతంత్రసంస్థగా గుర్తించి దాని విషయంలో ప్రభుత్వం ఎలాంటి జోక్యం కలిగించుకోనడం లేదన్నారు. ఇక బ్యాంకివారు కూడా ప్రభుత్వానికి సర్వవిధాలా తగినసహాయం చేస్తున్నారన్నారు.

దేశం తీవ్రమైన ద్రవ్యోల్బణ స్థితిని అనుభవిస్తున్నదనే విమర్శలను శ్రీ అయ్యంగార్ విమర్శించారు. అయితే గత నాలుగేళ్లుగా ధరల పెరుగుదల చిక్కు కలగించేట్లుగా పెరిగినమాట నిజమని అంగీకరించారు. ఈ విధంగా ధరలను పెరగనివ్వడం మంచిదికాదని, ధరలను తగ్గించడానికి తగినచర్యలు తీసుకోవాలంటూ, దేశంలో ద్రవ్యం స్థిరత్వాన్ని కాపాడడము నేది కేవలం ప్రభుత్వానికీ, రిజర్వుబ్యాంకికి నెందన బాధ్యతగా భావించడం తగదన్నారు. దేశంలోని అన్నివర్గాలకు చెందినవారు ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని కార్మికులు, సూపర్ వైజర్లు, మేనేజర్లు, పారిశ్రామికులు, ఉద్యోగులు కూడా క్రమశిక్షణ, నిజాయితీతో కష్టపడి పని చేయవలసి వుంటుందన్నారు. రిజర్వు బ్యాంకి తీసుకొనే చర్యలకు తోడు పన్నులు, పరిపాలనా రంగాలలోకూడా తగినచర్యలు తీసుకుంటేనే ఫలితం వుంటుందంటూ ఇలా అన్నారు:

"ద్రవ్య స్థిరత్వానికి గాను దేశంలో రూపాయి కొనుగోలు శక్తి కొంతకాలం నిలకడగా వుండాలి. ఇందులో ఎల్లకాలం నిలకడ అసంభవం. ఎంతో కొంత హెచ్చు తగ్గులు తప్పవు. ఉత్పత్తికి ప్రోత్సాహ మివ్వడానికి కొన్నింటి ధరలు కొద్దిపెరగడం కూడా అవసరమే. పోతే దేశం బయటకూడా రూపాయికిమృతు స్థిరంగా వుండాలి. ఎగుమతులు దిగుమతులు, విదేశ వాణిజ్యంలో లాభనష్టాల మీద ఇది ఆధారపడి వుంటుంది. బడుగుజీవులకు అంతర్గతంగా ఇంగులో కొన్ని చిక్కులు వుంటాయి. విదేశీ సహాయం ఇంగుకు అత్యవసరం.

"రెండు శక్తుల సమన్వయం ద్వారా దేశంలో ద్రవ్య స్థిరత్వం ఏర్పడుతుంది. అందులో ఒకశక్తి వాడకానికి వినియోగానికి అందుబాటులో వుండే సరుకులు, సర్వీసులు, రెండవశక్తి అందుబాటులో వుండే ద్రవ్యం. భారతదేశపు పరిస్థితుల్లో సరుకులు, సర్వీసుల ఉత్పత్తిని మించి ద్రవ్యం అందుబాటులో వుంటుంది. కనక కొంతకాలవధి పిమ్మట ధరల పెరుగుదల తప్పదు. సరుకులు, సర్వీసుల ఉత్పత్తికంటే తక్కువద్రవ్యం వున్నప్పుడు, కొంత మంతా పర్యవసిస్తారు.

వ్యవధి పిమ్మట ధరలు పడిపోవడం తప్పదు.

"సరుకులు, సర్వీసుల ఉత్పత్తిని జాతీయాదాయంలోని మార్పులనుబట్టి మదింపు వేస్తారు. మన జాతీయాదాయంలో నూటికి 50 వంతులు వ్యవసాయానికి సంబంధించినది. కనక వ్యవసాయోత్పత్తులలోని మార్పుల ప్రభావం ధరలపాయిమీద హెచ్చుగా వుంటుంది. 1950-51 నుంచి ధరలస్థాయిని, ఇతరత్రా ఆర్థిక సూచీలతోపోల్చి సంగ్రహంగా సమీక్షించి చూచినప్పుడు, ద్రవ్యం అందుబాటు ప్రభావం లోకు ధరల స్థాయిమీదను, జీవనవ్యయం మీదను వుంటున్నదని, అందులోను వ్యవసాయోత్పత్తులు, ముఖ్యంగా ఆహార పదార్థాల ఉత్పత్తి కీలకమైనదిగా వుందని తెలియవస్తున్నది."

ఈ రెండు పరిణామాలనుబట్టి ద్రవ్యం అందుబాటును తగ్గించడానికి పరపతుల కంట్రోలువంటివి రిజర్వుబ్యాంకి తీసుకున్న చర్యలను శ్రీ అయ్యంగార్ వివరించారు. ఈ చర్యల ఫలితం కనిపించిందంటూ ఈ చర్యలకుకూడా కొన్ని హద్దులు కలవన్నారు. ఈ చర్యలవల్ల ఉత్పత్తికి భంగం కలుగుతుందనే విమర్శలకు సమాధానం చెప్పారు. పన్నులవిధానంవల్ల ద్రవ్య విస్తరణ జరుగుతున్నది కనక రిజర్వుబ్యాంకి తీసుకున్న చర్యలను విరమించాలనే వాదనను నిరాకరించారు. క్రమశిక్షణ, కష్టపడి పని చేయడం, నిజాయితీ అనేదే అభివృద్ధికి అనువైన మార్గంగా వుందన్నారు.

ముందుగా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మద్రాసుశాఖ కార్యదర్శి శ్రీ పి. కె. నరసింహన్ తమ సంస్థ లక్ష్యాలను వివరించారు. దీని అధ్యక్షులు శ్రీ కె. బి. మాధవ ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు. ప్రొఫెసర్ కె. వాసుదేవన్ అభివందనాలు చెప్పారు.

ఆల్జీరియా విముక్తి: నాసర్ హెచ్చరిక

లండన్, నవంబరు 1: ఆల్జీరియా స్వేచ్ఛా స్వాతంత్రాలా సముపార్జనకై రేకెత్తిన మహోత్సాహాన్ని చంపడానికి సామ్రాజ్యవాదులు చేసే ప్రయత్నాన్ని ఫలించనివని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్ నేడు ఆల్జీరియా విమోచన పోరాటం ఆరవ వార్షికోత్సవ సందర్భంలో కైరో విశ్వవిద్యాలయంలో జరిగిన సభలో హెచ్చరించారు. నాసర్ ప్రసంగాన్ని కైరో రేడియో ప్రసారం చేసింది.

"అరబ్ జాతి గౌరవ మర్యాదలు మనకు ఒకటే. పాలస్తీనా - ఆల్జీరియా రెండూ మనకు సమానమే. ఉత్తర అట్లాంటిక్ సంధి ఆయుధాలను ఫ్రాన్సు ఆల్జీరియాలో ప్రయోగిస్తున్నది. ఆ వ్యవస్థ స్వేచ్ఛాదేశాలకు ప్రతినిధిట! కాని ఆల్జీరియాకు స్వేచ్ఛ ఎక్కడ? స్వేచ్ఛా రాజ్యాలనబడేవి ఆయుధాలను ఫ్రాన్సుకు ఎందుకందిస్తున్నాయి?" అని నాసర్ ప్రశ్నించారు.

ఆల్జీరియా స్వాతంత్ర్య పోరాట వార్షికోత్సవ సందర్భంలో ఫర్హత్ అబ్బాస్ ఒక రేడియో ప్రసంగం చేస్తూ ఫ్రాన్సు ఆల్జీరియా నప్పదం ఆశలను భగ్నంచేసిందని ఆరోపించారు.

ఘనా అధ్యక్షుడు నుక్రుమా ఆల్జీరియా పోరాటానికి అండగావుంటామని హామీనిచ్చారు.

ఆల్జీరియా పోరాటం ఆరవ వార్షికోత్సవం సందర్భంలో పెద్ద ఎత్తున రక్తపాతం జరుగుతుందని భయపడారు. కాని, అంతా ప్రశాంతంగానే ఉన్నట్లు వార్తలందాయి. గత రాత్రి ఒక గ్రామంపై విప్లవకారులు దాడిచేసి ఒకరిని చంపి 10 మందిని గాయపరచారు ఆల్జీర్స్‌లో వ్యాపారం నేడు మూసివేశారు. కార్యాలయాలు తెరవలేదు.

శుక్రవారంనాడు డీగాల్ రేడియో ప్రసంగం చేస్తాడు. అది ఆల్జీరియా స్వయంనిర్ణయాధికారం గురించి. దాని కోసం అంతా ఎదురుచూస్తున్నారు.

బాగ్దాద్‌లో నేడు ఆల్జీరియా జాతీయవాదులను బలపరుస్తూ 15 వేల మంది పిల్లలు, విద్యార్థులు వూరేగారు.

బీరూట్‌లో ఫ్రెంచి రాయబార కార్యాలయం ఆవరణ గోడనెక్కిన విద్యార్థులు ఒక చెట్టుపై ఆల్జీరియా పతాకం ఎగురవేశారు.

పశ్చిమాసియాతటస్థ దేశాలతో మైత్రి

అయూబ్ పర్యటనోద్దేశం: రియాద్‌కు ఆగమనం

కరాచీ, నవంబరు 1: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సౌదీ అరేబియా, అరబ్ రిపబ్లిక్‌ల పర్యటన నేడు ప్రారంభమవుతున్నది. పాకిస్తాన్ విదేశాంగ విధానం మారడానికి ఇది కొంతలోడ్డెడుకన్నని పరిశీలకులు భావిస్తున్నారు.

అరబ్ దేశాలలో పాకిస్తాన్‌కుఆమధ్య బొత్తిగా గౌరవంలేదు ఇప్పుడు అయూబ్‌ఖాన్ హయాంవచ్చాక కొంత సద్భావం కలిగింది. పైగా రష్యాతో నూనె వప్పందం చేసుకోవటం కూడా మార్పుకు ఆధారం:

అయూబ్‌ఖాన్ నేటి ఉదయం అరేబియా రాజధాని రియాద్ చేరుకున్నారు. నాలుగురోజులపాటు దేశంలో పర్యటిస్తారు.

ఆరబ్ రిపబ్లిక్ బ్రిటిష్ సంబంధాలు

నవంబర్ 30 న రాయబారుల నియామకం

కైరో, నవంబరు 1: బ్రిటన్, ఆరబ్ రిపబ్లిక్‌లు నవంబరు 30 నుంచీ దౌత్య సంబంధాలు పునరుద్ధరించుకొని ఆరోజున రాయబారులను నియమించుకుంటాయని కైరో వార్తాపత్రిక అల్ అహ్రాం వెల్లడించింది.

1956 లో సూయజ్ కోసం యుద్ధం జరిగిన నాటినుంచి ఉభయదేశాలమధ్య తేలిన సంబంధాలు తెగిపోయినవి.

ఫ్రెంచిలో 'చిత్ర' నాటక ప్రదర్శనం

బొంబాయి, నవంబరు 1: విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ శతజయంత్యుత్సవాల సందర్భమున నవంబరు 16 వ తేదీన పారిస్‌లోని ఐక్యరాజ్య సాంస్కృతిక మందిరంలో ఫ్రెంచి భాషలో 'చిత్ర' నాటకమును ప్రదర్శిస్తారు.

ఈ ప్రదర్శనము ఫ్రాంసులో భారతరాయబారి శ్రీ యస్. రాఘవన్ సమక్షములో ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణప్రసంగముతో ప్రారంభమవుతుంది.

భార్యను చంపినసేనం: మరణశిక్షకు బదులు యావజ్జీవ ఖైదు

కాకినాడ వాస్తవ్యుని అప్పీలులో హైకోర్టు తీర్పు

హైదరాబాదు నవంబరు 2: తన భార్యను స్వహస్తాలతో హత్య చేసిన సేనానికి కాకినాడ నివాసి జేగల పోలెరుకు రాజమండ్రి సెషన్స్ జడ్జి విధించిన మరణ శిక్షపై, నిందితుడు చేసుకున్న అప్పీలును పరిశీలించి మరణశిక్షను యావజ్జీవ శిక్షగా మార్చుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులైన శ్రీ జగన్మోహనరెడ్డి శ్రీ మునికన్నయ్యలు తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ వారి కథనం ఇది:

నిందితుడు తన భార్యను హత్య చేసుకున్న రోజుకు ముందురోజుకు ఉభయులకు వివాహమై ఒక సంవత్సరం గడిచింది. కాకినాడలో రెండుగదులు గల ఒక ఇంటిలో భార్యాభర్తలు నివసిస్తున్నారు. నిందితుడు (భర్త) బట్టల మిల్లు (టెక్స్టైల్ మిల్లు) లో పనిచేస్తున్నాడు. నేరం జరిగిన రోజున అంటే 1960 జూన్ 1 వ తేదీన భార్యాభర్తలిద్దరూ భార్య తల్లిదండ్రులు నివసిస్తున్న ప్రక్క గ్రామానికి వెళ్లి రాత్రి గం 1-30 లకు తిరిగి తమ ఇల్లు జేరుకున్నారు. ఇద్దరూ ఇంటిలో ప్రవేశించారు. లోపల తలుపులకు గడియలు బిగించుకున్నారు. కొన్ని నిముషాలు గడిచినతర్వాత భార్య, తనను చంపి వేస్తున్నాడని గట్టిగా కేకలు పెట్టింది. కేకలు విని ఇరుగుపొరుగువారు వచ్చారు. తలుపు తట్టారు. కానీ తలుపులు తెరుచుకోలేదు వెంటనే వారు తలుపులు విరగకొట్టి లోపల ప్రవేశించారు. వారికి ఎదురుగా రక్తసిక్తమైన కత్తిని తన చేతులలో ధరించిఉన్న నిందితుడు కనపడ్డాడు. గట్టిగా అడిగినతర్వాత ఆ కత్తిని ఒక వ్యక్తి (ఇరుగుపొరుగు వ్యక్తికి) ఇచ్చివేశాడు. ఆతనిభార్య రక్తపుమడుగులో పడిఉంది. తావాపని ఒక కళింగొన్ని తుడిచివేయటానికి చేసినట్లు నిందితుడు జవాబుచెప్పాడు.

సెషన్స్ విచారణలో- తాను లేనప్పుడు ఎవరో ఒక వ్యక్తి తనగదిలో ప్రవేశించాడని అతడే ఈ నేరాన్ని చేసిఉంటాడని నిందితుడు అన్నాడు. తనభార్య చనిపోయిఉండటం చూసి తాను కేకలుపెట్టగా, ఇరుగు పొరుగువారు తానే ఈ నేరం చేసినట్లు అనుమానపడి, తనను పోలీసులకు అప్పజెప్పారని వాదించాడు.

ఈ కేసును విచారించిన అదనపు సెషన్స్ న్యాయమూర్తి (రాజమండ్రి) నిందితుని వాదాన్ని త్రోసిపుచ్చాడు. పరిస్థితుల సాక్ష్యం దృష్ట్యానిందితుని సాక్ష్యం సరిగాలేదని అన్నారు. చట్టం విధించిన అత్యధిక శిక్షను నిందితునికి విధించారు.

సాక్ష్యాన్ని పరిశీలించిన హైకోర్టు డివిజన్ బెంచ్ న్యాయమూర్తులు పరిస్థితులు నివేదించిన సాక్షాలదృష్ట్యా నిందితుడు నేరస్థుడే అని ఋజువౌతున్నదని, నిందితుని వాదం అనంగీకారమైనట్టేదని స్పష్టపరిచారు.

అయితే కేసులో నివేదితమైన పరిస్థితులవల్ల నిందితునికి యావజ్జీవ కారాగారవాసశిక్షవిధిస్తే చాలునని తీర్పు ఇస్తూ, హైకోర్టుడివిజన్ బెంచ న్యాయమూర్తులు నిందితునికి క్రిందికోర్టువారు విధించిన మరణశిక్షను త్రోసిపుచ్చారు:

నిందితుని తరఫున శ్రీయుతులు దాసి రామారావు, సి. శ్రీనివాసాచారి, ఎ. ఎస్. ఆర్. పంతులు వాదించగా, ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఓ. చిన్నారెడ్డి వాదించారు.

లేఖలు:

వైరా ప్రాజెక్టుక్రింద నీటి సప్లై చిక్కులు

ఆర్యా, వైరా ప్రాజెక్టు కైతాంగం, నీటి సరఫరా విషయంలో దిగులు పడవలసిన గుస్తీతి యేర్పడింది. ప్రాజెక్టు రిజర్వాయర్‌లో నిన్నటివరకు తొమ్మిదడుగుల నీరు నిలవవుండేది కైతులు చెబుతున్నారు. కాని సరఫరాకు విషయంలో గట్టి బాధ్యత వహించి అధికారులు పనిచేయటంలేదనీ యిందువల్ల దిగువ గ్రామాల బోలాలకు నీరు అందడం కష్టమే మాగాణిపంట యెండి పోవడానికి సిద్ధంగా వుందనీ బాధ్యతలిగిన వ్యక్తులు తెలియ పరుస్తున్నారు. పెద్ద కొలువలు రెండింటిలోనూ కొలువల మొగలోగల గ్రామాలవారికే నీరు లభ్యం అవుతోంది కాని, దిగువ భాగం స్థితిని (2½ వేల ఎకరాలు) గురించి కనీసం కనుక్కునే వారు కూడా కనపడడం లేదని మొరపెడుతున్నారు.

"అధికారులు తూములకు మొదటి నుండే చివరి వరకు తాళాలు వేసి లిగిన కట్టుబాట్లు చేయడంలేదు. ఇందువల్ల పై తూములవారు తమ యిష్టం వచ్చినట్లుగా తూములు ఎత్తివేసి, నీటిని వాడుకుంటున్నారు. దిగువ గ్రామాలైనదాచాపురం, లింగన్నపాలెం, గరికపాడు, గన్నవరం చిన్న, లీరవల్లి రాపల్లి, గ్రామదుటకు నీరులేక బరిపోలాలు ఎండిపోతున్నవి. ఈ విషయాలు ప్రాజెక్టుసూపరింటెండెంటుకు తెలియ చేయగా "తూములు ఇలా పగులగొడుతున్నట్టు యెన్ని రిపోర్టులు పంపినను, నీటి పంపిణీకి బాధ్యతవహించిన రెవెన్యూ శాఖవారు చర్యలు తీసుకొనడంలేదనీ, మేమేం చేయగలమనీ" సమాధానం చెబుతున్నారు. వరిపంట పొట్టవేసే ఈ అత్యావసర తరుణంలో కనీసం వంతుల పద్ధతిని అమలు పరిచి ఈ గ్రామములకు నీరు సరఫరా చేయని పక్షంలో పంటకు నచ్చిన పైరు పాడైపోతుంది. బాధ్యతవహించిన రెవెన్యూ: పి. డబ్ల్యు.డి. ఇరిగేషన్ అధికారులు వెంటనే చర్య గైకొని తగిన యేర్పాటు చేయించాలి.

ఒక్క కుడికాలవేకాదు ఎడమ కాలవల స్థితికూడా దిగువన ఇలాగే వున్నట్టు ఆ ప్రాంతీయులు చెబుతున్నారు. కొలువల మొగలోనే గల గ్రామాలలో కూడా తూముల మొదటి భాగం వారు దిగువ బోలాలను నీటిని రానివ్వడంలేదని షికాయతులు తెరుచుగా చేస్తున్నారు. మరి, పగులుతూన్న నీరు ఎవరికి సంతృప్తి చేకూరుస్తున్నదో తెలియటంలేదు. ఈ సంవత్సరం యిన్ని జటంకాలను అధిగమించి, పంటపండినా, యీ ప్రాజెక్టు క్రింద 10% పంటకూడా రాబడి అయే అవకాశం లేదని ప్రస్తుతం వినవస్తున్నది.

(ఖమ్మంమెట్టు) —నీలం వెంకటరెడ్డి,
(ఫాలదుగుమండల కాంగ్రెసుఅధ్యక్షులు)

వేరుసెనగ విత్తనాలు

ఆర్యా, రైతుకి సంవత్సరం ప్రకృతి చక్కెదురుగా నున్నది. తొలుత అధ్యవృష్టి పిదప అతివృష్టి. ఇందువల్లరైతులో సప్లపోయినాడు. ఉన్న పైరుపులు సప్లయి లేనంతగా కాసుండా వేరుసెనగ పంటమాత్రం ప్రకృతి పరీక్షించే విత్తనాలకైన చాలనిపించనిది అయినది.

గుంటూరుజిల్లా బాపట్ల రేపల్లె తాలూకాలలోని మాగాణి పంటకోతలు రైతుకు కొంచం గిట్టుబాటుగుతున్నది. కాని యీ యీ సంవత్సరం పునాస పంట దెబ్బ తినుటచేత వేరుసెనగ విత్తనాలైనను దొరకునా లేదానని ఈ ప్రాంతపురైతు లాందోళన చెందుచున్నారు. దొరికినను యకరాకు ఒక్క విత్తనాలకి 80, 90 రూపాయిలు పెట్టుబడిపెట్టవలసి వచ్చుచున్నది. ఊ క్రొత్తి పొత్తసందున పెట్టుబడికి డబ్బు దొరకదేమోననికూడ రైతు లాందోళన పడుచున్నారు. ప్రభుత్వంవారు వెంటనేమంచివిత్తనాలు డిపార్టుమెంటుదారి ద్వారా జాగ్రత చేయించి సకాలంలో సరసమైన రేటుకు సప్లయి చేయించకోరుతున్నారు.

కనుమూరి వెంకటరాజు, అధ్యక్షుడు,
సైఫన్ రైతుసంఘం పెదపల్లి.

* * *

వాణిజ్యనౌకల్లో ఆంధ్ర నావికులు

ఆర్యా, వాణిజ్య నౌకలలో పని చేయు కలాసీలకు శిక్షణ ఇచ్చుటకు భారత ప్రభుత్వము, మూడు చోట్ల శిక్షణ నౌకలను ఏర్పరచివున్నారు: ఇవి విశాఖపట్నం, కలకత్తా, నవలకీ పట్టణాలలో ఉన్నవి. విశాఖపట్నంలో ఉన్న శిక్షణనౌకకు, నావికులను తిప్పేగు చేయుటలో, ఒక సంవత్సరము క్రిందటివరకూ ప్రభుత్వ నిర్ణయానుసారం, ఆంధ్రనుండి 6 గురిని, తమిళనాడునుండి 11 గురిని, కేరళనుండి 3 గురిని, ప్రతి నెలా భర్తీ చేయుచుండెడివారు. పైగా బొంబాయి ప్రాంతాలనుండి రిక్రూటుచేసిన 60 మందిలో 40 మందికి నవలకీవద్ద శిక్షణఇస్తూ, మిగిలిన 20 మందిని విశాఖనౌకకు పంపించేవారు. ఇటువల, అన్ని నౌకలలోనూ ఈ సీట్లు 35 చొప్పున కుదించబడినవి. ప్రస్తుతం ఆంధ్రనుండి 4 గురిని మాత్రమే ప్రతి నెలా ఎంచుకొనుచున్నారు.

విశాలాంధ్ర ఏర్పడకపూర్వం ఆంధ్ర రాష్ట్రమునుండి 6 గురిని నెలకొట్టచేసినా, విశాలాంధ్ర ఏర్పడినపిదప, ఈ సీట్లను ప్రభుత్వము పెంచలేదు. 650 మైళ్ళు సముద్ర ప్రాంతి పరివృతమైన విశాలాంధ్రకు నావికులశిక్షణ సీట్లలో ఇది అన్యాయము. సముద్ర ప్రాంతాలలో, నౌకలలో పనిచేయువారి కుటుంబములు, మాజీ-బర్మా బోటుపనివాండ్ర సంతతివారూ ప్రస్తుతం తిమ్మప్రాచీన వృత్తియైన నావికాయావేవిద్యకూ, వృత్తికీ తగిన అవకాశములేక చిక్కులు పడుతున్నారు. గాన భారత ప్రభుత్వమువారు నేటి అత్యావసరతను గుర్తించి వాణిజ్య నౌకలలో ఆంధ్రప్రదేశ్ నుండి శిక్షణకొరకు, నెలకు 25 మందిని కనీసంగా, నెలకొక్కసారి చేసినయెడల, నావికాజాతుల పునరావాసమునకు దోహదము కాగలదని కోరుచున్నాను.

కొమర శంకరరామాయణం.
(అధ్యక్షుడు; ఆంధ్ర మత్స్య పారిశ్రామిక సంఘం, కళింగపట్నం.)

* * *

రాగూరు వర్ధంతి విరాళాలు వసూలు

ఆర్యా, మనదేశములో మహనీయ వ్యక్తులుగా పరిగణింపబడే శ్రీ రవీంద్ర

సాంఘిక భద్రత

ఢిల్లీలో శిక్షణ తరగతులం ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబర్ 1: ఆసియా ప్రాంతానికి సంబంధించిన సాంఘిక భద్రతా నిర్వహణ శిక్షణ శిబిరం నేడు ప్రారంభమైంది. భారతప్రభుత్వ సహకారంతో అంతర్జాతీయ కార్మిక కార్యాలయం ఈ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నది. భారత ప్రతినిధులతోపాటు ఆసియా రాజ్యాల ప్రతినిధులు కొందరు ఈ శిక్షణలో పాల్గొన్నారు. కాలం నెలరోజులు.

శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కేంద్ర కార్మికశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎమ్. మీనన్ సాంఘిక కార్మిక విధానాలకు సంబంధించిన స్థూలమైన సిద్ధాంతాలను, నిర్వచించటం ఈ శిక్షణోద్దేశ్యం కావనీ, సాంఘిక భద్రతా పథకాల దైనందిన నిర్వహణలో తలఎత్తేబటువంటి పరిపాలనా సమస్యల పరిశీలనే ప్రధానోద్దేశ్యమనీ అన్నారు.

దేశంలోని సాంఘిక భద్రతా పథకాలను వివరిస్తూ శ్రీ మీనన్ 17 లక్షల మంది ఫ్యాక్టరీ కార్మికులు కార్మికుల ఆరోగ్య భీమా పథకంక్రింద 28 లక్షల మంది ఇతర రంగాలలోని కార్మిక ఉద్యోగుల ప్రావిడెంటుఫండు పథకం క్రింద 3,50,000 మంది బొగ్గు కార్మికులు 5 లక్షలమంది టీతోటలు ప్రావిడెంటు ఫండు పథకంక్రింద పదుపాయాలు కలిగి ఉన్నారని అన్నారు.

ప్రస్తుతం ఉన్న విధానంలోనే సాంఘిక భద్రతా పథకాన్ని మరింత కేంద్రీకృతం చేయవచ్చునా అనే అంశం పరిశీలింపబడుతున్నదని శ్రీ మీనన్ అన్నారు.

కార్మికుల ఆరోగ్య భీమా సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ వి. ఎన్. రాజన్ మాట్లాడుతూ దేశంలోని వివిధ భీమా విధానాలను సమీక్షించారు.

రెండవ నౌకా నిర్మాణ కేంద్రం

ఎర్నాకులంలో స్థల సేకరణకు ఏర్పాట్లు

ఎర్నాకులం, అక్టోబరు 31: రెండవ నౌకానిర్మాణ కేంద్రానికి ఎర్నాకుళ సముద్రతీర ప్రాంతంలో 100 ఎకరాల భూ సేకరణ పథకానికి సంబంధించిన సాంకేతికవివరాలు నేడిక్కడ జరిగిన అధికార సమావేశంలో పూర్తి చేయబడినవి.

కేంద్ర రవాణా, సమాచారమంత్రి (నౌకాశాఖ) ఉపకార్యదర్శి శ్రీ యస్. కె. వెంకటాలం, పోర్టు నిర్వహణాధికారి శ్రీ యం. యస్. వెంకట్రామన్, చీఫ్ ఇంజనీర్ శ్రీ సి. వి. వెంకటేశ్వరన్ కేరళ ప్రభుత్వ అధికారులు చర్చల్లో పాల్గొన్నారు.

"అవసరమైన భూమిని కేరళ ప్రభుత్వం త్వరలో సేకరిస్తుంది. సాధ్యమైనంత తొందరగా కొచ్చిన్‌లో నౌకా నిర్మాణానికి దాన్ని ఏర్పాటు చేయాలని భారతప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇందుకు విదేశీసంస్థల సాంకేతిక సహకారము పొందే విషయమై ఉన్నత స్థాయి పరిశీలన జరుగుతున్నది" అని శ్రీ వెంకటాచలం పత్రికావిలేఖరులకు తెల్పారు.



కేంద్రమంత్రి శ్రీ రాజ్ బహదూర్ ఈ మధ్య ప్రారంభోత్సవం జరిపిన మద్రాసు రేవులోని కొత్త విభాగం దృశ్యం.

క్యూబాపై అమెరికా 'దురాక్రమణ' ఆపడం సమితి తక్షణ కర్తవ్యం

సర్వప్రతినిధి సభలో సోవియట్ హెచ్చరిక: గ్వాటిమాలా దండయాత్ర కేంద్రమైనట్లు వెల్లడి

ఐక్యరాజ్యసమితి, నవంబరు 1: "క్యూబాపై అమెరికా జరిపిన దురాక్రమణను ఐక్యరాజ్యసమితి పరాజితం చేయాలి. తన 15 సంవత్సరాల మనుగడలోను ఐక్యరాజ్య సమితి, క్యూబా రిపబ్లిక్‌ను ప్రస్తుతం ఎదుర్కొంటూన్న ప్రమాదకర పరిస్థితుల పరిణామాలవంటి వానిని చవిచూచి వుండలేదు" అని రష్యా నేడు ఐక్యరాజ్యసమితిలో ప్రకటించింది.

సమితి సర్వసభ్య సమావేశంలో సోవియట్ ప్రతినిధివర్గ ప్రధాన సభ్యుడు శ్రీ వాలెరిన్ జోరిన్ ఈ ప్రకటన చేశారు.

1956 లో ఈజిప్టు వ్యవహారాలలో బ్రిటన్, ఫ్రాంసులు చేసుకున్న జోక్యం గురించి మాట్లాడుతూ శ్రీ జోరిన్ ఇలా అన్నారు.

"తమ చేతిలోని కీలుబొమ్మ అయిన ఇజ్రేల్‌ను సమర్థించే నిమిత్తం ఈజిప్టు వ్యవహారాలలో బ్రిటన్ ఫ్రాంసులు జోక్యం కలిగించుకున్నందువల్ల ఈజిప్టు ప్రజలంతా "ఊహాతీతమైన కష్టనష్టాలకు గురి అయ్యారు.

"కానీ ఈనాడు సమయం మించిపోలేదు. తమకున్న బలంద్వారా, ఆయుధాలద్వారా స్వేచ్ఛాప్రియులైన క్యూబా ప్రజానీకం దాసోహమనేట్లు చేయాలని దురాక్రమణదారుడు ప్రయత్నిస్తున్నాడు. ఈ ప్రయత్నాలను ఆలస్యం కాకుండానే మనమంతా తగిన చర్యలలో పతిఘటించి నిలిపివేయాలి."

క్యూబా విషయాన్ని మొదట ప్రధాన రాజకీయ సంఘంలో చర్చించాలనే సమితి సార్వభౌమ సంఘ సూచన ప్రకారం గాక, దానిని సర్వసభ్య సమావేశంలోనే చర్చించాలని క్యూబా ఫిర్యాదులనుగురించి 99 మంది సభ్యులుగల సర్వసభ్య సమావేశంలో చర్చిస్తూ శ్రీ జోరిన్ పైవిధంగా అన్నారు.

తన ప్రభుత్వం చేసిన ఫిర్యాదుయొక్క తీవ్రత, దానిని వెంటనే చర్చించాల్సిన ఆవశ్యకతల దృష్ట్యా రాజకీయ సంఘానికి గాక, సమితి సర్వసభ్యసమావేశానికే దానిని నివేదించాలని క్యూబా విదేశాంగా శాఖమంత్రి డా॥ రావుల్ రాన్ నిన్న సమితిలో స్పష్టపరిచారు.

శ్రీ జోరిన్ ఇలా అన్నారు. "సామ్రాజ్యవాదుల దురాక్రమణవల్ల అపాయ స్థితిలో చిక్కుకున్న స్వేచ్ఛాప్రియ క్యూబా ప్రజలకు ఐక్యరాజ్య సమితి చేయూతనిచ్చి, రక్షించాలి."

ఫ్రెంచి వార్తాసంస్థ ఇంకా ఇలా తెలియజేస్తూన్నది!

క్యూబాపై ఆర్థిక ఒత్తిడులు కలుగజేస్తూ, అమెరికా రాష్ట్రాలన్నవ్యవస్థయొక్క లక్ష్యాల ప్రకటనా పత్రం (చార్టర్)ను అమెరికా ఉల్లంఘించినదని శ్రీ జోరిన్ అన్నారు.

"అమెరికానుండి సహాయం పొందే దేశాలు తమతమ విదేశాంగ విధానాలలో స్వతంత్రంగా వ్యవహరించే సత్తాను కోల్పోతవి. అందుకే అమెరికా ఆయా దేశాలకు సహాయం చేస్తుంది. క్యూబాకు అమెరికా చేసే సహాయం క్యూబాను ఒక త్రాడుతో బంధించి ముప్పుతిప్పలు పెడుతుంది."

"గ్వాటిమాలావంటి దేశాలు దురాక్రమణదారుల బలాలకు స్థావరాలుగా మారిపోయాయి. ఇవి క్యూబాపై దాడి జరపటానికి స్థావరాలయ్యాయి. అమెరికా ధనంతో తయారైన వేలాది కైదీతపు సైనికులతో గ్వాటిమాలా ఒక "సైనిక శిబిరంగా" మారిపోయింది. అమెరికా ఆయుధాలు, అమెరికా సైనిక చోదకులు ఇక్కడ ఉన్నారు.

"క్యూబాలో దిగటానికి వీలుగా అన్ని అమెరికా ప్రయాణ సౌకర్యాలు వీరందరికీ లభ్యమయ్యాయి."

ఐక్ ప్రకటన

వాషింగ్‌టన్, నవంబరు 1:— అగ్నేయ క్యూబాలో ఉన్న గ్వాంటినామా నౌకా స్థావరాన్ని సంరక్షించుకొనటానికి అవసరమైన అన్నిచర్యలను అమెరికా తప్పక తీసుకొంటుందని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

"ముఖ్యంగా ప్రస్తుత క్యూబా ప్రభుత్వానికి, చైనా-రష్యా కూటమికీ మధ్యగల అతిసన్నిహిత సంబంధాల దృష్ట్యా గ్వాంటినామాలో అమెరికా పరిస్థితి ఏమిటో అర్థంచేసుకోవాలి" అని అధ్యక్షుడు చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

మికోయాన్‌తో క్యూబా నాయకుని చర్చ

మాస్కో, అక్టోబరు 31: ప్రస్తుతం మాస్కోలో పర్యటిస్తూన్న క్యూబా ప్రభుత్వ ఆర్థిక ప్రతినిధివర్గ నాయకుడు డా. ఎర్నెస్టో గెవారా సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయన్‌ను క్రెమ్లిన్‌లో దర్శించారని నేడు 'టాస్' ప్రకటించింది.

శ్రీ మికోయన్ గతనెల రోజులుగా మాస్కోలో కనిపించటం లేదు. అందుచేత ప్రభుత్వ వ్యతిరేకులకు పట్టినగతే యీయనకు పట్టిఉండవచ్చునని ఒక ఊహాగానం బయలుదేరింది.

అయితే సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్ అక్టోబరు 24 న మాట్లాడుతూ, శ్రీ మికోయాన్ శెలవు పెట్టినల్ల సముద్రతీరాన ఉన్నారని తెలియజేశారు.

సొరచేపల ఆహారంగా 17 మంది నావికులు!

సూయజ్, నవంబరు 1: ఎల్ గమిల్ అనే ఈజిప్షియన్ నౌక ఇటీవల ఎర్రసముద్రంలో మునిగిపోగా 19 మంది నావికులబాడ ఇప్పటివరకూ తెలియలేదు. వీరు గట్టు చేరుకోలేక నయినా చనిపోయి వుండాలి లేదా సొరచేపలు వీరిని తినివేసి అయినా వుండాలని, ప్రాణాలతో బయటపడ్డ ఇద్దరు నావికులు చెప్పారు.

ఉత్తర సముద్రంలో 2 నౌకలకు విపత్తు

ఎస్‌బర్గ్ డెన్‌మార్క్, అక్టో 31: ఉత్తర సముద్రంలోని ఒక ప్రాంతం నుండి 2 నౌకలు అత్యవసర సహాయార్థం సందేశాలు పంపినవని తెలుస్తున్నది.

ఈ 2 నౌకలలో ఒకటి "సింధూ (ఇండస్)-18" అని గుర్తించారు. పోతే, 2 వ నౌక "సింధూ-19" అని కోపెన్ హాగన్‌లోని డేనిష్ నావల్ కమాండ్ గుర్తించింది.

ఈ రెండూ బ్రిటిషు నౌకలే నట. ఇంజన్ గదిలోకి సముద్రజలం ప్రవేశించి నందువల్ల తక్షణ సహాయం కావాలని సింధూ 18 సందేశాలు పంపించింది. నౌక పైభాగంలో ఉన్న 18 మందికి ప్రమాదభయం లేదని, ఏమంటే ఇంకా కొన్ని గంటలసేపు వరకు నౌక సముద్ర జలాలమీద ప్రయాణం చేయగలదని కాప్టెన్ చెప్పాడు.

నార్త్ రేడియోకు చెందిన ఒక అధికారికొన్ని ప్రశ్నలకు జవాబులు చెబుతూ సింధూ 18 నౌక ఒక్కటే ప్రమాదంలో చిక్కుకున్నట్లు తెలియజేశాడు.

ప్రమాదస్థితిని రాత్రి గం 6-30 లకు తప్పించివేసినట్లు రేడియో ప్రకటించింది.

భద్రతామండలి విస్తరణ

వెన్వెంటనే జరగాలని నైజీరియా ఉద్ఘాటన

ఐక్యరాజ్యసమితి, నవం 2: సమితి భద్రతామండలిని, ఆర్థిక సాంస్కృతిక మండలినీ వెన్వెంటనే విస్తృతం చేయాలని నైజీరియా నిన్న కోరింది.

సమితిలో ఆఫ్రికా కామాటకు చెల్లుబాటు వుండాలంటే ఇట్లా చేయటం అత్యవసరమనీ, ఇందులో జాప్యానికి ఎంతమాత్రం అవకాశంలేదనీ నైగీరియా ప్రతినిధి శ్రీ జాజావాచుకు ప్రత్యేక రాజకీయ సంఘసమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

ఆఫ్రికాలో నేడు 25 స్వతంత్ర రాజ్యాలు వున్నాయి. అటువంటి ఖండానికి ఈ రెండు మండలులలోనూ ఒక్క స్థానంకూడా లేకపోవటం ఘోర్నంగా వుంటుంది. బడుగుదేశాలకు అరికి సహాయం చేయటానికి సమితి పెద్ద పెద్ద పథకాలు వేస్తున్నది. మరి ఆ బడుగు ప్రాంతాలమాట ఇక్కడ గట్టిగా వినబడనిదే ఈ పథకాలు ఎట్లా అమలు జరుగుతాయో అర్థం కావటంలేదు. అని శ్రీ వాచుకు అన్నారు.

ఈ రెండు మండలులలో సభ్యుల సంఖ్యను పెంచాలనే ప్రతిపాదన 1956-నుంచీ సర్వ ప్రతినిధి సభ అజెండాలో వుంటున్నది. ఈవిస్తృతి జరగాలంటే సమితి ప్రణాళికను సవరించవలసి వుంది. సమితిలో నైనా ప్రతినిధిగా కమ్యూనిస్టునైనా ప్రభుత్వాన్ని పరిగణించేవరకూ ప్రణాళికను సవరించటానికి వీలులేదని సోవియట్ రష్యా వాదిస్తున్నది.

ఖైరతాబాద్, ఇంజనీరింగ్ సంస్థలో నవంబర్ 3 న జరిగే రాష్ట్ర ఉత్పత్తి మండల చతుర్థసమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, అధ్యక్షత వహిస్తారు.

ఇండోనీషియాలో నూనె పరిశ్రమ ప్రభుత్వపరం

విదేశీకంపెనీలకు సౌకర్యాలు రద్దు: ప్రభుత్వ బిల్లు ప్రచురణ

జకార్తా, నవంబరు, 1: చమురుగనుల త్రవ్వకం నిర్వహణ విషయాలలో విదేశీకంపెనీలకు ఇక ఎట్టి సౌకర్యాలూ ఇవ్వబడవు. ఇండోనీషియా నూనెపరిశ్రమ యావత్తూ ప్రభుత్వ సంస్థలపరం అవుతుంది; లేదా, ప్రభుత్వం నియమించే కంట్రాక్టర్లు (విదేశీ సంస్థలకు కూడా అవకాశం) ఇక ప్రభుత్వం చెప్పినట్లు పనిచేస్తారు.

అధ్యక్షులు శ్రీ సుకర్నో సంతకంతో ప్రచురితమైన ఒక ప్రభుత్వ బిల్లులో దీనికి సంబంధించిన వివరాలు పొందుపరచారు. ఇంతవరకు డచ్చివారు రూపొందించిన నిబంధనల ప్రకారమే గనులపై యాజమాన్యం వుంటూ వచ్చింది. దేశంలో వుండే మూడు ముఖ్యమైన చమురు సంస్థలు స్టాండర్డు వ్యాక్యూం, బర్మాషెల్, కాల్టెక్స్.

బిల్లు పార్లమెంటు ఆమోదం పొందాల్సి వున్నది. అయితే చమురు సంస్థల ప్రతినిధులుమాత్రం విదేశీసంస్థలు ఇండోనీషియాలో మామూలుగా తమ పనులు తాముచేసుకుపోవచ్చునే చెపుతున్నారు. ప్రభుత్వానికి ఈ సంస్థలు కంట్రాక్టర్లుగా పనిచేస్తాయన్నమాట.

ఈబిల్లును "చమురు, సహజవాయువు బిల్లు" అని వ్యవహరిస్తున్నారు. పెట్టుబడి, నిపుణులు అవసరమైనందున విదేశీ సంస్థలను సంతృప్తికరమైన షరతులపై కంట్రాక్టర్లుగా నియమించే ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చిందని బిల్లు ప్రతిపాదనకుగల కారణాలలో వివరించారు. అన్వేషణ, రవాణా, అమ్మకం అంతా ప్రభుత్వ సంస్థలే చేస్తాయి.

న్యూయార్కు పత్రికా రచయితలసమ్మె విరమణ

న్యూయార్కు, నవంబర్ 1: న్యూయార్కు పత్రికల గిల్డుకు సంబంధించిన 7 పత్రికలవారు నేటి ఉదయం ఒక అంగీకారానికి వచ్చిన ఫలితంగా నేడు జరిగవలసిన పత్రికా రచయితల సమ్మె విరమించబడింది. పత్రికా రచయితల సంఘం నేటి అర్ధరాత్రినుండి సమ్మె ప్రారంభించాలని నిర్ణయించింది. పత్రికలవారి నిర్ణయం ఈకొత్తానికి రెండుగంటలతరువాత ప్రకటింపబడింది.

ఇరుపక్షాల సంప్రతింపుల దారులూ దాదాపు 18 గంటలకాలం చర్చలు జరిపినమీదట ఒక అంగీకారానికి రావటం జరిగింది.

లోక్‌సభ సమావేశంలో ప్రభుత్వరంగం పథకాలపైచర్చ

వివిధ సభ్యులచే తీర్మాన ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబర్ 1: నవంబర్ 14 వ తేదీన సమావేశం కానున్న లోక్‌సభలో ప్రభుత్వ రంగానికి సంబంధించిన వివిధ ప్రణాళికల విషయం చర్చించటానికి అనేక సభ్యులు తీర్మానాలను తయారుచేశారు.

విపరీతంగా పెరిగిపోతున్న ధరలను గురించి అన్నిపార్టీలకు సంబంధించిన కొందరు సభ్యులు ఒక ప్రతిపాదను కూడా తయారుచేశారు.

ప్రతి సిమెంటు పరిశ్రమల చేతన సంఘాలనివేదికలకు సంబంధించిన నివేదికలు కూడా ఈ సమావేశంలో చర్చకు రాగలవు.

ప్రభుత్వ రంగానికి సంబంధించిన వాటిలో ఇండియన్ ఎయిరులైన్స్ కార్పొరేషన్, హిందుస్థాన్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్, హిందుస్థాన్ ఆంటీ బయాటిక్స్ లిమిటెడ్, హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, ఇండియన్ రిఫైనరీస్ లిమిటెడ్, ది నేషనల్ న్యూస్ ప్రింట్ అండ్ పేపర్ మిల్స్ లిమిటెడ్, అశోకా హోటల్స్ లిమిటెడ్, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, ది హెవీ ఎలెక్ట్రికల్స్ లిమిటెడ్, ది భారత్ ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్ మొదలగువాటిని గురించి చర్చించాలని తీర్మానాలు తయారుచేయబడినాయి.

సమయ అవకాశాలకు లోబడి ఈ తీర్మానాలను లోక్‌సభ స్పీకర్ స్వీకరించారు.

తూర్పుపాకిస్తాన్‌లో తుఫాను ఉప్పెనవల్ల మళ్లీ తీవ్ర నష్టం

నవకాళీజిల్లాలో నూటికి 40 ఇళ్లు ధ్వంసం: చిట్టగాంగ్‌లో రాకపోకలు బంద్

కరాచి, నవంబరు 1: తూర్పు పాకిస్తాన్ కోస్తా ప్రాంతంపై దెబ్బతీసిన పెను తుపానువల్ల నవకాళీ, బారిసాల్ జిల్లాలలో విపరీతనష్టము సంభవించినదని నేడిక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ప్రాణనష్టం సంభవించినట్లు తనకు వార్త లందలేదని తూర్పు పాకిస్తాన్ గవర్నర్ అజామ్‌ఖాన్ పాక్ శాస్త్రీయ అధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ బుర్కీకి టెలిఫోనుద్వారా తెల్పారు.

నవకాళీజిల్లాలో 40% ఇళ్ళు నాశనమయ్యాయని, చాలా కోస్తాదీవులు దెబ్బతిన్నవని, ఉప్పెనవల్ల తీవ్రనష్టం సంభవించలేదని, ఇక్కడి కందినవార్తల వల్ల తెలుస్తున్నది. బారిసాల్ జిల్లాలోని పైర్లు కూడా తీవ్రంగా దెబ్బతిన్నది.

నేటి మధ్యాహ్నము వరకు చిట్టగాంగ్‌కు రాకపోకలు బంద్ అయాయి. అన్నిరకాల ప్రయాణ సౌకర్యాలకు భంగముకల్గింది.

గతమాసంలో తుపానువల్ల దెబ్బతిన్న చిట్టగాంగ్, నవకాళీ, బేకర్‌గంజ్ జిల్లాలలోని కోస్తాప్రాంతాలు ఉప్పెనకు గురయిన సంగతి తెలిసినదే పై జిల్లాల్లో సరిగా ఎంత కష్టము సంభవించినది ఇంకా తెలియలేదు.

తేజ్‌గాల్ విమానాశ్రయంనుండి చిట్టగాంగ్‌కు నేటిఉదయం బయలుదేరిన పాక్ 'ఇంటర్నేషనల్ విమానం' 1½ గంటల తరువాత తిరిగి వచ్చినది. నేటి ఉదయంవరకు చిట్టగాంగ్ విమానాశ్రయంలో నీళ్ళు ఉన్నవని వార్తలందాయి.

చిట్టగాంగ్‌లోని తూర్పు పాకిస్తాన్ రైఫిల్స్ సిగ్నల్ కేంద్రము పైకప్పు రేకులు కొట్టుకపోయాయని, భవనం పడిపోయిందని నేటిఉదయం తెలియవచ్చింది.

బేకర్‌గంజ్ జిల్లా దక్షిణప్రాంతంలో ఆస్తిపాస్తులను చాలా నష్టము సంభవించినదని ఝాలాకటి నుండి వార్తలందాయి. అక్టోబరు 10 నాటి తుఫానులో ఈ ప్రాంతంలో సుమారు 1000 మంది మరణించారు.

డక్కా, పైన పేర్కొన్న జిల్లాల మధ్య టెలిఫోను, టెలిగ్రాఫ్ లైనులు ధ్వంసమయ్యాయి.

తూర్పు పాకిస్తాన్ గవర్నరు శ్రీ అజామ్‌ఖాన్ ప్రస్తుతము తీసుకోవలసిన సహాయచర్యల పరిశీలనకై నేడు ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.

డక్కా-తుఫానుకు గురయిన జిల్లాల మధ్య వెంటనే టెలిఫోను, టెలిగ్రాఫ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సమావేశం నిశ్చయించింది.

నష్ట పరిశీలనకై ఉన్నతాధికారులు నేడు విమానం (ఉభయచరము)లో చిట్టగాంగ్, కోస్తాదీవులకు బయలుదేరారు.

ఆటంబాంబు

పాటిల్ ప్రసంగవార్తకు పి. టి. ఐ. సవరణ

మద్రాసు, నవంబరు 1: భారతదేశం కూడా ఆటంబాంబును ఉత్పత్తి చేయాలని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ గ్వాలియర్‌లో అన్నట్లు మొదట పంపిన వార్తను పి. టి. ఐ. వార్తాసంస్థ దరిమిలాను సవరించింది.

తాజావార్తప్రకారం శ్రీ ఎస్. కె. పాటిల్ అక్కడి ఇంజనీరింగు విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ, భారతదేశం జలవిద్యుచ్ఛక్తినీ, థర్మల్ విద్యుచ్ఛక్తినీ ఉత్పత్తి చేస్తోందనీ, ఇక అణువిద్యుచ్ఛక్తినికూడా ఉత్పత్తి చేయబోతున్నదనీ మాత్రమే అన్నారు. బాంబు ఉత్పత్తిప్రసక్తి తీసుకురాలేదు.

మద్రాసులో ముసురు

మద్రాసు, నవంబరు 2: మద్రాసులో నిన్న, ఇవాళ రోజంతా సూర్యదర్శనం లేకుండా ఆకాశము మబ్బులుపట్టి ఎడతెరిపిలేనివాన పడింది, తెల్లవారుఝాము 2 గంటలకు పట్టినవాన విడవకుండా కురిసింది. అనేక ప్రాంతాలలో రోడ్లు జలమయమై జనము, వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బంది ఏర్పడింది. నైరుతిగాను, అరేబియా సముద్రంలో ఆగ్నేయంగానువాయుగుండాలు ఏర్పడినందున దక్షిణ మద్రాసు రాష్ట్రంలో వర్షము బాగా పడవచ్చును.

Alembic
గ్లైకోడిన్
టెర్ప-వసాకా
దగ్గును ఆపుతుంది

దగ్గును ఆపుతుంది
కొరింత,
ఛాతీలో
దగ్గులకు
సత్వరమైన
రక్షకమైన
గృహవైద్యము

మైసూరు శాసనసభ కాంగ్రెస్ నాయకునిపై అవిశ్వాసప్రకటన

అనుమతించకూడదని పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

బెంగుళూరు, నవంబరు 1: శాసనసభా కాంగ్రెసు పక్ష నాయకునిపై (మైసూరులో) అవిశ్వాస ప్రకటనకు ఏ సభ్యునికి అనుమతి నివ్వకూడదని పార్లమెంటరీబోర్డు నిశ్చయించినట్లు తనకు చెప్పారని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ జట్టి నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

మంత్రివర్గము తగ్గింపు, పునర్నిర్మాణము, విస్తరణ నాయకునికే వదిలివేశారని, ఆ విషయాన్నిగూర్చి ఆలోచించవలసిందిగా తనని కోరినట్లు శ్రీ జట్టి తెలియజేశారు.

ఈ నిర్ణయం దృష్ట్యా తనకు, కాంగ్రెసు అధ్యక్షుడు, పార్లమెంటరీబోర్డు సభ్యులమధ్య చర్చలు జరిగాయనీ, ఈ సందర్భములో రాయచూర్‌లో కాంగ్రెసు అధ్యక్షున్ని రెండు మూడుసార్లు కలుసుకున్నామని చెప్పారు.

పార్టీలో విభేదాలను తొలగించుకొనుటకు శ్రీ నిజలింగప్పను కలుసుకుంటారా అనగా రాయచూర్ వెళ్ళేముందు రెండుసార్లు వారిని కలుసుకున్నామని, అవసరమైతే వారినీ నేనో, నన్ను వారో కలుసుకోగలరనికూడా శ్రీ జట్టి అన్నారు.

స్థానిక స్వపరిపాలన కేంద్ర సంఘం

న్యూఢిల్లీ, నవంబర్ 1: కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ అధ్యక్షతన నవంబర్ 8 నుండి 11 వరకూ జరిగే స్థానిక స్వపరిపాలన కేంద్రసంఘ సమావేశంలో స్థానిక సంస్థలకు సంబంధించిన వివిధ విషయాలన్నీ సమన్వయాలనూ చర్చిస్తారు. వివిధ రాష్ట్రాల స్థానిక స్వపరిపాలనా శాఖల మంత్రులు ఈ సమావేశానికి వస్తారు.

పాకీవారి పరిస్థితులను మెరుగుచేయటం, పెంటతీసుకు వెళ్ళేటానికి లాగుడుబండ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వ సహాయం మొదలగు విషయాలను ఈ సమావేశం చర్చిస్తుంది. స్థానిక సంస్థలు హరిజనుల నివేశన గృహాలు నిర్మించే విషయం కూడా చర్చించబడుతుంది.

స్థానిక సంస్థలలో బహుసభ్య నియోజకవర్గాల బదులు ఏకసభ్య నియోజకవర్గాల ఏర్పాటును గురించి కూడా ఈ సమావేశం చర్చిస్తుంది.

నీరు, ఆరోగ్యమూ, రోడ్ల నిర్వహణ, డ్రైనులను తొలగించటం, టాక్సీ స్టాండులు మొదలగు విషయాలను కూడా చర్చించగలరు.

సమ్మెల విచారణ సంఘము, స్థానిక ఆర్థిక విచారణ సంఘాల నివేదికలను అమలుచేసే విషయం కూడా ఈ సమావేశంలో చర్చకువస్తుంది. స్థానిక సంస్థలకు సంబంధించిన అనేక ఇతర విషయాలను ఈ సమావేశం చర్చిస్తుంది:

స్థానిక సంస్థలలో చర్చ కార్యనిర్వహణ అధికారుల విభజనను గురించి కూడా ఈ సమావేశంలో చర్చించటం జరుగుతుంది.

సోవియట్ రష్యా

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం

సర్వసభ్య సమావేశంలో సోవియట్ ప్రతినిధివర్గ ప్రధాన సభ్యుడు శ్రీ వాలెరిన్ జోరిన్ ఈ ప్రకటన చేశారు.

1956 లో ఈజిప్టు వ్యవహారాలలో బ్రిటన్, ఫ్రాంసులు చేసుకున్న జోక్యం గురించి మాట్లాడుతూ శ్రీ జోరిన్ ఇలా అన్నారు.

"తమ చేతిలోని కీలుబొమ్మ అయిన ఇజ్రేల్‌ను సమర్థించే నిమిత్తం ఈజిప్టు వ్యవహారాలలో బ్రిటన్ ఫ్రాంసులు జోక్యం కలిగించుకున్నందువల్ల ఈజిప్టు ప్రజలంతా "ఊహాతీతమైన కష్టనష్టాలకు గురి అయ్యారు.

"కానీ ఈనాడు సమయం మించిపోలేదు. తమకున్న బలంద్వారా, ఆయుధాలద్వారా స్వేచ్ఛాప్రియులైన క్యూబా ప్రజానీకం దాసోహమనేట్లు చేయాలని దురాక్రమణదారుడు ప్రయత్నిస్తున్నాడు. ఈ ప్రయత్నాలను ఆలస్యం కాకుండానే మనమంతా తగిన చర్యలలో ప్రతిఘటించి నిలిపివేయాలి."

క్యూబా విషయాన్ని మొదట ప్రధాన రాజకీయ సంఘంలో చర్చించాలనే సమితి సార్వభౌమ సంఘ సూచన ప్రకారం గాక, దానిని సర్వసభ్య సమావేశంలోనే చర్చించాలని క్యూబా ఫిర్యాదులనుగురించి 99 మంది సభ్యులుగల సర్వసభ్య సమావేశంలో చర్చిస్తూ శ్రీ జోరిన్ పైవిధంగా అన్నారు.

తన ప్రభుత్వం చేసిన ఫిర్యాదుయొక్క తీవ్రత, దానిని వెంటనే చర్చించాల్సిన ఆవశ్యకతల దృష్ట్యా రాజకీయ సంఘానికి గాక, సమితి సర్వసభ్యసమావేశానికే దానిని నివేదించాలని క్యూబా విదేశాంగా శాఖమంత్రి డా॥ రావుల్ రాన్ నిన్న సమితిలో స్పష్టపరిచారు.

శ్రీ జోరిన్ ఇలా అన్నారు. "సామ్రాజ్యవాదుల దురాక్రమణవల్ల అపాయ స్థితిలో చిక్కుకున్న స్వేచ్ఛాప్రియ క్యూబా ప్రజలకు ఐక్యరాజ్య సమితి చేయూతనిచ్చి, రక్షించాలి."

ఫ్రెంచి వార్తాసంస్థ ఇంకా ఇలా తెలియజేస్తూన్నది!

క్యూబాపై ఆర్థిక ఒత్తిడులు కలుగజేస్తూ, అమెరికా రాష్ట్రాలన్నవ్యవస్థయొక్క లక్ష్యాల ప్రకటనా పత్రం (చార్టర్)ను అమెరికా ఉల్లంఘించినదని శ్రీ జోరిన్ అన్నారు.

"అమెరికానుండి సహాయం పొందే దేశాలు తమతమ విదేశాంగ విధానాలలో స్వతంత్రంగా వ్యవహరించే సత్తాను కోల్పోతవి. అందుకే అమెరికా ఆయా దేశాలకు సహాయం చేస్తుంది. క్యూబాకు అమెరికా చేసే సహాయం క్యూబాను ఒక త్రాడుతో బంధించి ముప్పుతిప్పలు పెడుతుంది."

"గ్వాటిమాలావంటి దేశాలు దురాక్రమణదారుల బలాలకు స్థావరాలుగా మారిపోయాయి. ఇవి క్యూబాపై దాడి జరపటానికి స్థావరాలయ్యాయి. అమెరికా ధనంతో తయారైన వేలాది కైదీతపు సైనికులతో గ్వాటిమాలా ఒక "సైనిక శిబిరంగా" మారిపోయింది. అమెరికా ఆయుధాలు, అమెరికా సైనిక చోదకులు ఇక్కడ ఉన్నారు.

"క్యూబాలో దిగటానికి వీలుగా అన్ని అమెరికా ప్రయాణ సౌకర్యాలు వీరందరికీ లభ్యమయ్యాయి."

ఐక్ ప్రకటన

వాషింగ్‌టన్, నవంబరు 1:— అగ్నేయ క్యూబాలో ఉన్న గ్వాంటినామా నౌకా స్థావరాన్ని సంరక్షించుకొనటానికి అవసరమైన అన్నిచర్యలను అమెరికా తప్పక తీసుకొంటుందని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

"ముఖ్యంగా ప్రస్తుత క్యూబా ప్రభుత్వానికి, చైనా-రష్యా కూటమికీ మధ్యగల అతిసన్నిహిత సంబంధాల దృష్ట్యా గ్వాంటినామాలో అమెరికా పరిస్థితి ఏమిటో అర్థంచేసుకోవాలి" అని అధ్యక్షుడు చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

మికోయాన్‌తో క్యూబా నాయకుని చర్చ

మాస్కో, అక్టోబరు 31: ప్రస్తుతం మాస్కోలో పర్యటిస్తూన్న క్యూబా ప్రభుత్వ ఆర్థిక ప్రతినిధివర్గ నాయకుడు డా. ఎర్నెస్టో గెవారా సోవియట్ ప్రథమ ఉపప్రధాని శ

న్యూఢిల్లీలో అక్టోబరు 31 న అంతర్జాతీయ ఎలక్ట్రో—టెక్నికల్ కమిషన్ సమావేశం జరిగింది. ఆ సమావేశాన్ని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభించారు. డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోపన్యాసం ఇస్తున్న దృశ్యం.

ఆగ్నేయాసియాలో జనాభాసమస్య వృద్ధి

ఓర్పుతో పనిచేస్తేనే సమస్య పరిష్కారం

కొలంబో ప్రణాళిక సాంకేతిక సలహామండలి నివేదిక

టోకియో, అక్టోబర్ 31: "ఆసియాలో (దక్షిణ ఆగ్నేయ ప్రాంతంలో) జనాభా విపరీతంగా పెరుగుతున్నది. ఇందువల్ల ఏర్పడే దుర్గతిని తప్పించేందుకు సభ్య దేశాలు కృషిచేస్తున్నవి. ఓర్పు, పట్టుదలతో కృషిచేస్తేనే అభివృద్ధి సాధనలో ఒక అడుగు ముందుకు వేయడం సాధ్యం" అని కొలంబో ప్రణాళికకు సంబంధించిన సాంకేతిక సహకార మండలి సర్వసభ్య సమావేశానికి అందజేసిన వార్షిక నివేదికలో పేర్కొన్నది.

1960 లో కొలంబో ప్రణాళిక ప్రారంభించినప్పటి నుండి ఆసియాలో 100 మిలియన్లు జనాభా పెరిగింది.

కొలంబో ప్రణాళిక సాంకేతిక సహకారపథకం క్రింద సాధించిన ఫలితాలు ఎదుర్కొంటున్న సమస్యలు, దక్షిణ, ఆగ్నేయ ఆసియాలో ఆర్థికాభివృద్ధి విషయాలపై సంప్రతింపులసంఘం అందజేసిన తొమ్మిదవ వార్షిక నివేదికపై చర్చించి అంగీకరించుటకు కొలంబో ప్రణాళికాధికారుల 12 వ సమావేశం నేడిక్కడ ప్రారంభమైనది. నవంబర్ 22 వరకు సమావేశం జరుగుతుంది 21 సభ్యదేశాలనుండి సుమారు 200 మంది పరిశీలకులు, ప్రతినిధులు హాజరయ్యారు.

మధ్యాహ్నం జరిగిన సర్వసభ్య సమావేశంలో, వార్షిక నివేదికలో చేర్చవలసిన ప్రకటనలను 14 దేశాలు లాంఛనంగా ప్రవేశపెట్టాయి. రేపటి సర్వసభ్య సమావేశంలో తిక్కన 7 దేశాలు తమ ప్రకటనలు ప్రవేశపెడుతవి. ప్రకటన వివరాలు విడుదల చేయలేదు.

కొలంబో ప్రణాళికామండలి తయారుచేసిన వార్షికనివేదికను వరుసగా 16 కార్యవర్గాలు, రచనాసంఘము, సర్వసభ్య సమావేశము, మంత్రివర్గ సమావేశాలు పరిశీలిస్తాయి. నవంబర్ 14 నుండి 17 వరకు జరిగే మంత్రివర్గ సమావేశము ప్రణాళికమండలి అందజేసే నివేదికపై చర్చిస్తుంది.

దశరాజ్య రచనా సంఘం, దశరాజ్య సాంకేతిక సహకార ఉపసంఘం, సప్తరాజ్య సమాచార ఉపసంఘాలను ఏర్పాటు చేయుటకు నేటి సర్వప్రతినిధి సమావేశం అంగీకరించింది. గతంలో సాధించిన ఆర్థికాభివృద్ధిని పరిశీలించేందుకు ముందు సాధించవలసినవిషయాలను పరిశీలించేందుకు రెండు కార్యవర్గాలు రచన సంఘంలో ఏర్పాటు చేయబడినవి. రచనా సంఘం అధ్యక్షస్థానానికి న్యూజిలాండ్ ఎన్నికైనది. సభ్యత్వంపొందిన దేశాలు బర్మా, కెనడా, శ్రీలంక, భారత్ ఇండోనీషియా, జపాన్, పాకిస్తాన్, ఇంగ్లాండ్, అమెరికా.

సాంకేతిక సహకార ఉపసంఘంలో దేశాలు ఆస్ట్రేలియా, కంబోడియా, కెనడా, భారత్ ఇండోనీషియా, జపాన్ న్యూజిలాండ్ పాక్, ఇంగ్లాండ్, అమెరికా.

సమాచార ఉపసంఘం ఆస్ట్రేలియా, శ్రీలంక, ఇండోనీషియా, మలయా, తాయ్‌లాండ్, ఇంగ్లండ్, వియత్‌నామ్: రేపు పై రెండు ఉపసంఘాలకు ఒక అధ్యక్షుని ఎన్నిక జరుగుతుంది.

1959-60 కి ప్రణాళిక మండలి అందజేసిన నివేదికలో కొలంబో ప్రణాళిక క్రింద దక్షిణ ఆగ్నేయ ఆసియా దేశాల మధ్య జరిగిన సాంకేతిక శిక్షణాసహాయం పేర్కొనబడినది. నివేదిక నేడు విడుదల చేయబడినది.

ఇప్పుడు దక్షిణ ఆగ్నేయ ఆసియా దేశాలు తమ ప్రజలకు ఉన్నత స్థాయి సాంకేతిక శిక్షణ నివ్వగలవు.

భారత్ ఇరుగు పొరుగు కొలంబో దేశాలకొరకు ఇప్పటికే చెయ్యిమందికి పైగా శిక్షణ నిచ్చింది. 1959-60 లో కొలంబో దేశాలకు శిక్షణా సౌకర్యాలు కల్పించిన 11 దేశాలలో భారత్ ఐదవది అమెరికా ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా కెనడాలు మొదటి నాలుగుదేశాలు.

అమెరికా గూఢచారి అరెస్టు

టాస్ వార్తాసంస్థ ప్రకటన

మాస్కో, నవంబరు 1: రష్యాలో అమెరికాకు గూఢచారిగా పనిచేస్తున్న అనుమానంమీద మిఖేల్ ప్లటోవిస్కీని రష్యా రహస్య పోలీసులు అరెస్టుచేసినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ ప్లటోవిస్కీకి యాండ్రీ క్రెప్సు, ఫ్యోటర్ పోస్నవిస్కీ అనే పేర్లు గూడా వున్నట్లు టాస్ ప్రకటించింది.

ఇంతకు పూర్వము అరెసు అయిన అమెరికా గూఢచారి ఫ్లవాన్ కేసు దర్యాప్తులో ఇతను ప్లటోవిస్కీతో కలిసి రష్యాలో రహస్యముగా ప్రవేశించినట్లు తెలిసింది.

మిన్‌స్క్‌లో నివాసం వుండి రహస్యాలు సంగ్రహించ వలసిందిగా అమెరికా రహస్య సమాచార శాఖవారు ప్లటోవిస్కీని ఆదేశించి వున్నారు.

అరెస్టు అయ్యే సమయంలో ప్లటోవిస్కీవద్ద రెండు రేడియో కేంద్రాలు, సైఫర్లు, సంకేతాలు, ఇతర రహస్య సమాచార సంగ్రహణ పరికరాలు, దొంగ సోవియట్ పాస్ పోర్టు, మిలిటరీ కార్డులు వున్నాయి.

బర్మాలో పాకిస్తాన్ అధ్యక్షుని పర్యటన

రంగూన్, నవంబరు 1: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ డిసెంబరు 1 వ తేదీన రంగూన్‌వచ్చి మూడు రోజులు వుంటారు. శ్రీ అయూబ్ వెంట తూర్పు పాకిస్తాన్ గవర్నరు జనరల్ అజంఖాన్ కూడా వస్తారు. వీరు బర్మా ప్రభుత్వంతో తూర్పు పాకిస్తాన్, బర్మా సరిహద్దు సమస్యలను చర్చిస్తారు.

3 వ వారము

ముద్దులొలికే మాటలతో ముగ్ధపరచే....

ఎం.ఆర్.ఎం. ప్రొడక్షన్సువారి

మావూరి అమ్మాయి

మాటలు పాటలు అనిసెట్టి

స్టూడియో ఏవి.ఎం

దర్శకత్వం A. భీమ్‌సింగ్

విజయా రిలీసు

7 వ వారం

అశ్వరాజ్ వారి

దీపావళి

నరకాసుర కథ

దర్శకత్వం యస్. రజనీకాంత్ B.A. కె. గోపాలరావు

FLOOD LIGHT

బందరు ప్రాంతంలో నేరాలు తగ్గుముఖం

పోలీసు బందోబస్తు ఫలితం

బందరు, అక్టోబర్ 31: తూర్పు రేంజిపోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ సర్దార్ ప్రహ్లాదసింగ్ ఈ నెల 20 వ తేదీనుంచి ఈ జిల్లాలో పర్యటిస్తున్నారు. కిందటివారంలో ఇక్కడ పోలీసుఉద్యోగులను సమావేశపరచి చర్చలు జరిపారు. అపరాధపరిశోధన వగైరాలను గురించి తగిన సూచనలు చేశారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ యం. ఇ. రెడ్డి ప్రత్యేకశ్రద్ధ ఫలితంగా నేరస్థులను పట్టుకొనడంలో పట్టణ పోలీసుసిబ్బంది చాలవరకు జయం పొందింది. గుంటూరుజిల్లానుంచి వచ్చి బందరులో వుంటున్న ఆరు దొంగ కేసులకు సంబంధించిన ముగ్గురు నేరస్థులను అరెస్టుచేశారు. ఇతరచోట్ల దొంగతనాలుచేసి బందరులో నగలు అమ్మజూపుతున్న వారిని కూడా పట్టుకున్నారు. ఇలా పోలీసుశాఖ శ్రద్ధవల్ల నేరాలు తగ్గుముఖం పట్టాయి.

బ్రిటిష్ ఇంజినీరు మరణం

మద్రాసు రేవులో దుస్సంఘటన

మద్రాసు, నవంబరు 1: ప్రస్తుతము ఇక్కడ రేవులోవున్న బ్రిటిష్ టాంకరు మూడవ ఇంజినీరు శ్రీ రాబర్టుకత్ సిల్వర్ ఆదివారంనాడు విషాద పరిస్థితులలో మరణించాడు.

25 ఏళ్ళలో ఈబ్రహ్మచారిఇంజినీరు సముద్రములో మునిగిపోయారు. లంగరు మెట్ట పమీపంలో బురదలో కూరుకొని వున్న దేహాన్ని రేవు ఈతగాడు పైకి తీశారు,

ఈ దుస్సంఘటన ఇలా జరిగినట్లు తెలుస్తున్నది. టాంకరీ 'బ్రిటిష్ ప్రోగ్రెస్' కాప్టెన్ ఆంస్ట్రాంగ్, మరో 8 మంది ఉద్యోగులతో మెరైన్ క్లబ్‌కు, వెళ్ళి ఆదివారంరాత్రి హార్బరుకు తిరిగి వచ్చారు, ఓడను చేరుకొనేందుకుగాను రేవు 'జాకీబోటు'లోకి దూకగా అది మునిగిపోయింది. రాబర్టు కేత్ సిల్వర్ కప్ప అంతా ఈగుకొని బయటపడ్డారు కాని సిల్వరు తల బురదలో కూరుకొని పోయినందున ఈదుకొని రాలేక పోయాడు.

అగ్నిప్రమాదం

రాజ్‌కోట, నవంబర్ 1: సురేంద్రనగర్ జిల్లాలోని కాయిలా గ్రామంలోని ఒకనూనెమిల్లు నిన్న తగులబడింది. దాదాపు ఒకలక్ష రూపాయిల నష్టం సంభవించింది. మిల్లులో ఉన్న వేరుసెనగ; నూనె నిల్వలు అన్నీ అగ్నికి ఆహుతి అయ్యాయి.

మిడ్‌లాండ్ థియేటర్

మొఘల్ ఆజమ్

2-30 6-15 10-00

మీ సీట్లు వెంటనే బుక్ చేసికోండి.

లండన్‌లో నేపాల్ రాయబారి కార్యాలయం విందుకు రాజమాత ఎలిజబెత్ రాణి, బ్రిటిష్ రాణి రెండవ ఎలిజబెత్, ఆమెకుమారుడు ఫిలిప్ రాకుమారుడు, ఇంకా ఇతర బ్రిటిష్ రాజకుటుంబం సభ్యులు హాజరైనారు. నేపాల్ రాజదంపతులు ఈ విందును ఏర్పాటుచేశారు. చిత్రంలో బ్రిటిష్ రాజమాత ఎలిజబెత్ రాణి విందు అనంతరం సెలవు తీసుకుంటున్నది.

ఫ్రెంచి మాజీ జనరల్ స్పెయిన్‌కు పరారీ?

సమితిని ధ్వంసం చేయాలని చూశారు

కృశ్చేవ్‌పై హెన్రీ కాబట్ లాడ్ ఆరోపణ

హేగ్ ఆరంజ్, (న్యూజెర్సీ) నవంబరు 1: ఐక్యరాజ్యసమితిని ధ్వంసం చేయాలని చూసినట్లు కృశ్చేవ్‌పై శ్రీ హెన్రీకాబట్ లాడ్జ్ ఒక ఆరోపణ చేశారు. ఈయన అమెరికా ఉపాధ్యక్షుడు ఎన్నికలకు రిపబ్లికన్ అభ్యర్థి.

నిన్న విలేఖరుల గోష్ఠిలో ఒక విలేఖరి సోవియట్ యూనియన్, శ్రీ కృశ్చేవ్, సమితినుంచి తొలగాలని చూశారా? అని అడగగా శ్రీ లాడ్జ్ ఇలా సమాధానమిచ్చారు.

"అయనను బ్రిడ్జి టేబుల్ వదలివెళ్ళే ధైర్యంలేని ఒక స్త్రీతో పోల్చవచ్చు. ఎందుకంటే ఇతరులు ఆమెను గురించి మాట్లాడుకుంటారని ఆమెకు భయం"

వేనా గురించి ఇలా చెప్పారు:

"వెనావారి ప్రభుత్వ పాశవికంగాను, ఉన్మాదంతో కూడినట్టిదిగాను ఉన్నది.

బార్సిలోనా, నవంబరు 1: ఆల్జీరియాలో ఇదివరకు ఫ్రెంచి సర్వసేనాపతిగా ఉన్న జనరల్ రవుల్ సలాన్ రహస్యంగా ఫ్రాన్స్‌నుంచి బయలుదేరి నిన్నరాత్రి ఇక్కడికి చేరారు.

అలెనిడా పాలెస్ హోటల్‌లో రాయిటర్ విలేఖరి కలుసుకోగా, సరిహద్దునుంచి ఇక్కడివరకూ 100 మైళ్ళ దూరం - టాక్సీలో వచ్చానని చెప్పారు ఇక్కడ ఆగు ఏడుగురు జులపాటు ఉండి ఫ్రాన్స్‌కు తిరిగి వెడతానన్నారు.

ఆల్జీరియా సమస్యకు మీరు సూచించే పరిష్కార మేమిటనగా "బాగ్దాద్‌లో జులక్రితమే నేను పారిస్‌లో చెప్పి ఉన్నానుగదా అన్నారు. ఫ్రాన్సుకు అటంబాంబులు ఉండాలంటారా? అని అడగ్గా ఫ్రాన్స్ ప్రథమ శ్రేణి రాజ్యాంగానిలచి, కమ్యూనిస్టు వ్యతిరేక కూటమిలో భాగస్వామిగా ఉండాలి అంటే అటంబాంబు ఆధారంగా తనసైన్యాన్ని పునర్నిర్మితం చేసుకో వలంటే పనిచేయమన్నారు.

సలాం 1958 మే లో ఆల్జీరియాలో తిరుగుబాటు జరిగినప్పుడు ప్రముఖపాత్ర నిర్వహించి, జనరల్ డి గాల్ అధికారంలో వచ్చేందుకుతోడ్పడ్డారు. ఇప్పుడు ఆల్జీరియా విధానంపై డి గాల్‌కు ఈయనకు సరిపడటంలేదు.

అణ్వస్త్రప్రయోగ పరీక్షల విరమణ

బ్రిటన్ కృషి: ఎలిజబెత్ రాణి ప్రసంగం

లండన్, నవంబరు 1: అణ్వస్త్ర ప్రయోగపరీక్షల విరమణపై జెనీవా సమావేశం జయప్రదం కావడానికి బ్రిటిష్ ప్రభుత్వం కృషిచేస్తూనే వుంటుందని ఎలిజబెత్ రాణి నేడు పార్లమెంటు క్రొత్త సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు. సమర్థవంతమైన అంతర్జాతీయ అన్వేషణ సమగ్రమైన నిరాయుధీకరణ సాధించడానికి తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేయగలదనికూడా ప్రసంగంలో తెల్పారన్నారు.

ఈ ప్రసంగాన్ని కన్సర్వేటివ్ మంత్రివర్గం రూపొందించింది. సింహాసనంనుంచి రాణిఎలిజబెత్ ఇలా ప్రసంగించారు.

సమితి చేస్తున్న పనికి దృఢమైన సహకారాన్ని మా ప్రభుత్వం ఇవ్వగలదు. ప్రాక్పశ్చిమ సంబంధాల అభివృద్ధే మాప్రభుత్వ విధానంలోని ప్రధాన లక్ష్యం కాగలదు."

"ఉత్తర అట్లాంటిక్ సంధి తదితర ప్రాంతీయ సంఘాలు అమలుజరగటంలో మాప్రభుత్వం తమపాత్రను పూర్తిగా నిర్వహించగలదు. ప్రపంచ శాంతి సంరక్షణలో బ్రిటిష్ సైన్యం తమధర్మాన్ని నిర్వర్తిస్తుంది."

సింహళానికి రష్యా పెట్రోలు

కొలంబో, అక్టోబరు 31: ప్రతీసంవత్సరం 1,80,000 టన్నుల రష్యన్ పెట్రోలును దిగుమతి చేసుకొనేందుకు కొత్తగా ఏర్పడిన సిలోన్ పెట్రోలు కంపెనీ కంట్రాక్టుపై సంతకాలు చేసిందని నేడిక్కడకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది. ప్రస్తుతం మార్కెట్టులోఉన్న ధరలకన్నా రష్యా పెట్రోలు ధర 25 శాతం తక్కువట.

లయన్సు డిస్ట్రిక్టు కొత్త గవర్నరు

మద్రాసు, నవంబరు 1: శ్రీ టి. సుందరం చెట్టియార్ మద్రాసు, మైసూరు కేరళ రాష్ట్రాలు, ఆంధ్రప్రదేశ్‌లో కొంత భాగముతోకూడి వలయన్సు డిస్ట్రిక్టుకు కొత్త గవర్నరుగా నియమితులైనారు. వీరు ఇంతవరకు డిప్యూటీ గవర్నరుగా వుండేవారు.

4 వ వారం

పత్రికలు ప్రజలు ప్రశంసిస్తున్న వినూత్న పౌరాణిక సమస్యా ...చిత్రం...

MAV PICTURES

ఏం.ఏం.వి. పిక్చర్సువారి

మాంగల్యం

...రాజశ్రీ విడుదల...

BHARATH STUDIO

ఎట్లు, ఎందుచేత

'అనాసిన్'

అందరి నాలుగు మందులవల్ల

తలనొప్పులు, జలుబులు, జ్వరము,

వీటికి చాలామంచిది

'అనాసిన్' వైద్యుని సురక్షితమైన ఔషధ యోగము వంటిది. అనగా 'అనాసిన్'లో నాలుగు మందులున్నవి — ప్రతీది ప్రత్యేక గుణముతో — అతి వేగమైన, అతి సురక్షితమైన, అతి రూఢియైన దాని మంచి మాత్రలలో నున్నవి.



- 'అనాసిన్' తలనొప్పులు, జలుబులు, పంటినొప్పి, వాత నొప్పులు బారన్న—అతి వేగముగా నివారించును.
- 'అనాసిన్' వరదలు పోట్లను శమన పర్చి, దిగులును వదలించును.
- 'అనాసిన్' పిరమును పోగొట్ట, మిక్కిలి సుఖముగా నిద్రమింపజేయును.
- 'అనాసిన్' జ్వరమును తగ్గించును. 'అనాసిన్' మీ జ్వర ఉష్ణమును అతివేగముగా యథాస్థితికి తెచ్చును అని వైద్య పరిశోధనలు బుజువు పర్చినవి.

'అనాసిన్' కంటె తొలివేగముగా మరేదీ చర్య జరుపదు

Registered User: GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.

TFI. H 181



సౌందర్యమును వివరించినందుకు కృతజ్ఞతలను

మీ కేశ సౌందర్యమునకు ప్రతిరోజు వాడవలసిన తల నూనె

స్వస్తిక్ పర్ఫ్యూమ్ కాస్టర్ ఆయిల్

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.



Shilpi S.O.M. 25 TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna. at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad, Phone: Madras 2544 & 21747 Hyderabad: 5703.